
RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

07 జూలై 2025 సోమవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:33

# పాలమూరు రైతులను మోసం చేసే కుట్ర

**కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో తెలుసు**

**కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా**


**కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారా**

**హరీష్‌రావు పై మండిపడ్డ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**



నిరంతరం రాష్ట్రంలో రైతులను మోసం చేయాలని, రైతులను ఆందోళనకు గురి చేయాలని బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతోంది. కుట్రపూరితమైన అబద్ధాలు ప్రచారాలు చేస్తోంది.
అబద్ధాలను గోబెల్స్ కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీష్? రావుకు అలవాటైపోయింది.
పంట వేసేటప్పుడు రైతులను ఆదుకునే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ప్రతి పంట సీజన్లో రైతులను ఆందోళనకు గురి చేసి, గందరగోళపరచాలనే దుర్బుద్ధి బీఆర్ఎస్ నేతలది.
నిరుడు వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారు.
ఆ విషయాన్ని మరిచిపోయి హరీష్?రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. యాసంగి సీజన్ కు ముందు కూడా బీఆర్ఎస్ ఇలాంటి అబద్ధాలు మాట్లాడింది. రైతులోకాన్ని ఆందోళనకు గురి చేయాలని అప్పుడు కూడా కుటిల ప్రయత్నాలు చేశారు.
గత వానాకాలంలో రాష్ట్రంలోని రైతులు 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారు.
యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే.. 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత తెలంగాణ రైతులది.
దేశ చరిత్రలోనే ఒకే ఏడాదిలో 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాధించిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైంది.
తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా నిలిస్తే ఓర్వలేని గుణం బీఆర్?ఎస్? లీడర్లది.
పదేండ్లలో తాము చేసిన తప్పులు, దుర్మార్గాలకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ ఇప్పటికీ రైతులను మోసం చేయాలని చూస్తున్నారు.
బీఆర్ఎస్ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. సీకెంట్? ఫైల్స్ టెక్నాలజీతో మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన విషయాన్ని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తప్పు బట్టింది.
మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అదే సీకెంట్ ఫైల్స్ పౌండేషన్ టెక్నాలజీతో నిర్మించటంతో ప్రమాదకరంగా మారాయి. అవి అక్కరకు రాని పరిస్థితిలోనే ఉన్నాయి.
గతంలో మేడిగడ్డ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదాట్లో పోసిన విషయం మరిచిపోయారా..?
ఎన్డీఎస్ఏ సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై తగిన నిర్ణయం తీసుకుంటుంది. హరీష్?రావు కల్లబొల్లి మాటలు నమ్మాల్సిన అవసరం మాకు లేదు.
కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గరి కన్నెపల్లి పంప్ హౌజ్? నుంచి నీటిని లిఫ్ట్ చేసి అన్నారం, అక్కడి నుంచి సుందిళ్లకు నీటిని లిఫ్ట్ చేయాలి.
ఆ మూడు బ్యారేజీలు తప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో, తప్పుడు డిజైన్లతో నిర్మించిన దుర్మార్గం గత ప్రభుత్వానిది. ఆ మూడు బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్డీఎస్ఏ హెచ్చరించింది. అయినా సరే, కన్నెపల్లి నుంచి నీటిని లిఫ్ట్ చేయాలని హరీష్?రావు పదే పదే మాట్లాడటం వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర తప్ప రైతులకు మేలు చేసే మంచితనం లేదు.
కాళేశ్వరం ప్రాజెక్టు అక్కరకు రాకుండా నిర్మించిన తమ అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకు అబద్ధాలు వల్లించటం తప్ప, ప్రజల ప్రయోజనాలను బీఆర్?ఎస్? లీడర్లు మరిచిపోయారు.
కల్వకుర్తి పంపులు ప్రతి ఏడాది జులై చివరిలో లేదా ఆగస్ట్ ఒకటో తేదీన స్విచాన్ చేసి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారు. ఈసారి కూడా అదే విధానం అమలవుతుంది. అందులో రైతులు సందేహించాల్సిన అవసరం లేదు. 2019లో ఆగస్ట్ 1%శ్రీ%, 2020లో ఆగస్ట్ 31, 2021లో ఆగస్ట్ 15న, 2022లో జులై 13న, 2023లో ఆగస్ట్ 6న కల్వకుర్తి లిఫ్ట్ లు ఆన్? చేశారు. గత ఏడాది జులై 27న స్విచాన్ ? చేశాం.
రైతుల అవసరాలు, నీటి నిల్వల ఆధారంగా సాగునీటి ప్రాజెక్టుల నీటిని ఎప్పుడు విడుదల చేయాలి. ఎంత ఆయకట్టుకు ఇవ్వాలి.. ఈసారి ఎంత సమర్థంగా వాడుకోవాలనేది ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది.
ఈనెల 11న జరిగే %ాజ×ౌూవీ% (స్టేట్? లెవల్? కమిటీ ఫర్? ఇంటిగ్రేటెడ్ వాటర్? ప్లానింగ్? అండ్? మేనేజ్?మెంట్?) మీటింగ్?లో తీసుకునే నిర్ణయాల ఆధారంగా అన్ని సాగునీటి ప్రాజెక్టులు, ఆయకట్టు ప్రణాళిక సిద్ధమవుతుంది.
కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా తరలించటం వెనుక అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కుట్రలన్నీ ఇప్పటికే బయటపడ్డాయి. వాళ్ల హయంలోనే పోతిరెడ్డిపాడు కెపాసిటీ రెండింతలకు మించి 88వేల క్యూసెక్కులకు పెంచుకున్నారు. రాయలసీమ లిఫ్ట్ స్కీమ్, ముచ్చుమర్రి నుంచి రోజుకు దాదాపు ఎనిమిది నుంచి పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లించుకునే కుట్రలకు బీఆర్ఎస్ దొంగచాటుగా సహకరించింది.
2004 నుంచి 2014 వరకు ఏపీ అక్రమంగా 770 టీఎంసీలు కృష్ణా జలాలు తీసుకపోతే.. 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో ఏపీ ప్రభుత్వం ఏకంగా 1225 టీఎంసీల నీళ్లు అక్రమంగా తీసుకుపోయినట్లు రికార్డులున్నాయి.
బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రయోజనాలను ఎలా తాకట్టుపెట్టారో తెలియజేసేందుకు ఇంతకు మించిన సాక్ష్యమేముంటుంది... ?
ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గోదావరి బేసిన్ లో, కృష్ణా బేసిన్ లో ఎక్కువ విస్తీర్ణంలో పంట లు సాగు చేసింది, ఎక్కువ సాగునీటిని వినియోగించింది, ఎక్కువ పంట పండించింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే సాధ్యమైంది.
కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం. వానాకాలం పంటలకు పెట్టుబడి సాయంగా రైతులకు అందించే ఆలోచన చేసింది మా ప్రభుత్వం. కేవలం 9 రోజుల రికార్డు వేగంతో రూ.9 వేల కోట్లు రైతు భరోసా పంపిణీ చేసిన ఘనత మాది. గతంలో బీఆర్ఎస్ ఎకరానికి రూ.5 వేల సాయం అందిస్తే.. ఎకరానికి మా ప్రభుత్వం రూ.6 వేల సాయం అందించింది. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా ఏకకాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసింది.గతంతో పోలిస్తే సాగునీటి వనరులను వినియోగించటంలోనూ మా ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పని చేసింది.
రైతులకు ఆర్థికంగా భరోసా ఇవ్వటంతో సాగు విస్తీర్ణం పెరిగింది. పంటల దిగుబడి రికార్డు స్థాయికి ఎదిగింది. పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగాయి. అందుకే రైతు మేలు కోరే కార్యక్రమాలు చేపట్టడంలో మా ప్రభుత్వం విజయం సాధించిందని చెప్పుకునేందుకు గర్వపడుతున్నాం.
ఇప్పటికైనా హరీష్ రావు? అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలని హితవు పలుకుతున్నాం.ౌ

## శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకుంటే కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు : అమిత్ షా



గుజరాత్, జూలై 6భారతీయ జన్‌సంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకపోతే కశ్మీర్? భారత్?లో కలిసేది కాదని కేంద్ర హోంమంత్రి అమిత్? షా పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా గుజరాత్?లోని ఆనంద్?లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశానికి ముఖ్యంగా జమ్ముకశ్మీర్? కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు.
జమ్ముకశ్మీర్?కు ప్రత్యేక హోదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370 ఆర్టికల్?ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. కశ్మీర్?కు స్వయంతప్రతిపత్తి కల్పించకుండా భారత్?లోనే పూర్తిగా విలీనం చేయాలని వాదించారు. ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. 1901లో బంగాల్?లో పుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాద నాయకుడు. దేశ ప్రజలు ఆయనను జమ్ముకశ్మీర్?తో అనుసంధానిస్తున్నారు. అది నిజమే ఎందుకంటే ఆయన లేకపోతే కశ్మీర్? భారత్?లో అంతర్భాగంగా ఉండేది కాదు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛాలెంగే అంటూ నినాదాలు చేస్తూ కశ్మీర్? కోసం తన ప్రాణాలను అర్పించారు. అలాగే బెంగాల్? ఈ రోజున భారత్?లో భాగంగా ఉండటానికీ కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, స్వామి ప్రణవానందకే పూర్తి క్రెడిట్ చెందుతుంది' అని అమిత్? షా అన్నారు.ఇక 10 మందితో ప్రారంభించిన భారతీయ జనసంఘ్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్?లాన్ నెహ్రూ మంత్రివర్గాన్ని బుజ్జగించే విధానానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత భారతీయ జనసంఘ్?ను స్థాపించారు. ఇది భారతీయ సంస్కృతి, ప్రయోజనాలకు కోసం అంకితమైన పార్టీగా దీనిని తీసుకొచ్చారు. నాడు 10మందితో ప్రారంభమై, నేడు 12 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ సందర్భంగా ఆయనకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నా' అని చెప్పారు.
దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, జవహర్?లాన్? నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల, సరఫరా శాఖ మంత్రిగా చేరారు. ఆ పదవిలో ఉండగా, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, సింద్రి ఫర్టిలైజర్ కార్పొరేషన్, హిందుస్థాన్ వంటి దిగ్గజ సంస్థలు ప్రారంభించి, భారత పారిశ్రామిక వృద్ధికి బలమైన పునాది వేసే సంస్థలను స్థాపించారు. ఆ తర్వాత వచ్చిన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామా చేసి 1951లో భారతీయ జనసంఘ్?ను స్థాపించారు.లియాకత్ అలీ ఖాన్‌తో జరిగిన దిల్లీ ఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముఖర్జీ 1950,ఏప్రిల్ 6న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామా చేశారు. అనంతరం 1951, అక్టోబర్ 21న, దిల్లీలో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. 1953లో కశ్మీర్?లో సందర్శించేందుకు వెళ్లినప్పుడు అక్కడు అరెస్ట్ చేశారు. జైలులో ఉండగానే జూన్? 23న మరణించారు.

## అంగన్‌వాడీల్లో 6,399 టీచర్, 7,837 హెల్పర్ పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం



హైదరాబాద్, జూలై 6 తెలంగాణలోని అంగన్?వాడీ కేంద్రాల్లో దాదాపు 20 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. టీచర్లు, హెల్పర్లు లేకపోవడంతో కొన్నిచోట్ల రోజువారీ నిర్వహణ, పూర్వ ప్రాథమిక విద్యా బోధన, పోషకాహారం అందించడం కష్టంగా మారుతోంది. పక్కా భవనాలు, సిబ్బంది లేకపోవడంతో ఏజెన్సీలు, ఇతర ప్రాంతాల్లో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ కష్టతరంగా మారుతోంది.
65 ఏళ్లు నిండిన వారిని ఉద్యోగ విరమణ చేయిస్తున్న ప్రభుత్వం, వాటిని భర్తీ చేయకపోవడంతో ఖాళీల సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం ఈ పరిస్థితిని అధిగమించేందుకు అంగన్?వాడీ కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయిచింది. మొత్తం 14,236 పోస్టులకు శిశు సంక్షేమ శాఖ ఆమోదం తెలిపింది. కానీ నోటిఫికేషన్ల జారీకి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. రెండు రోజుల క్రితం దీనిపై సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. త్వరగా పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొత్తం ఖాళీల్లో 6,399 టీచర్?, 7,837 హెల్పర్? పోస్టులు ఉన్నాయి.
తెలంగాణలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో టీచర్‌తో పాటు హెల్పర్ తప్పనిసరిగా ఉండాలి. గతంలో ఈ పోస్టులకు ఎంపికైన వారిలో పలువురు రిజైన్? చేయడం, ఇప్పటికే పని చేస్తున్న వారికి సూపర్‌వైజర్లుగా పదోన్నతులు రావడంతో సిబ్బంది కొరత ఏర్పడింది. 65 ఏళ్లు నిండిన టీచర్లు, సహాయకులు ఉద్యోగ విరమణ చేశారు. వారి సంఖ్య దాదాపు 7 వేలుగా ఉంది. ఖాళీలు ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి. అక్కడి కేంద్రాల్లో స్థానిక ఆదివాసీలు, గిరిజనుల్ని నియమించి, వారితోనే పూర్వ ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలని సర్కార్? భావిస్తోంది. ఈ మేరకు నియామకాలు చేపట్టేందుకు సాంకేతిక అడ్డంకులు ఎదురవుతున్నాయి.
ఇతర రాష్ట్రాల్లో పరిశీలించి : గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాల్లో స్థానిక ఆదివాసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండేవి. ఈ రిజర్వేషన్ల జీవోను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎలా ముందుకు వెళ్లాలని సంబంధిత శాఖ సమాలోచనలు చేస్తోంది. సాధారణ ఉద్యోగ ప్రకటన కింద నోటిఫికేషన్ ఇస్తే మాతృభాషలో విద్యాబోధన కష్టమవుతుందని అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో నోటిఫికేష న్లో సంబంధిత భాషలు తెలిసి ఉండాలన్న నిబంధన చేర్చితే ఎలా ఉంటుంది అన్న విషయాన్ని పరిశీలిస్తోంది. ఇతర రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నియామకాలు ఏవిధంగా చేపడుతున్నారో అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని శిశు సంక్షేమశాఖ అధికారులను ఆ శాఖ మంత్రి ఆదేశించారు. అధ్యయన నివేదిక అనంతరం ఉద్యోగ ప్రకటనలపై ముందుకు వెళ్లనుంది

ప్రజాబలం

07 జూలై 2025 సోమవారం


# ప్రజాస్వామ్యంలో చర్చలకు తావు లేదా?

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి ఒక గుర్తింపు, గౌరవం ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కావడంతో ప్రజల భాగస్వామ్యం ప్రతి దశలోను ఉంటుంది. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా ప్రతిపణాల సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకొని ప్రజలను కూడా కలుపుకొనిపోయే ప్రజాస్వామ్యబద్ధమైన పాలన, ఒక సామరస్య సుహృద్భావ వాతావరణంలో జరుగుతూ ఉంటుంది. ప్రజాస్వామ్యంలో చర్చలు కీలక పాత్ర వహిస్తాయి. దేశంలో ఈ మే నెల నాటికి మణిపూర్ మారణ హోమానికి రెండేళ్లు నిండింది. కుకీ మెయితీ జాతుల మధ్య వైరంగా పరిణమించిన రిజర్వేషన్ల సమస్యను అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా, దాదాపు 300 మంది మరణించినా చేష్టలుడిగిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాయి. చర్చలు జరిపే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు. చివరికి ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ తప్పుకుంటే రాష్ట్రపతి పాలన విధించారు. ప్రధాన మంత్రి మాత్రం ఏనాడు మణిపూర్ గురించి పార్లమెంటులో మాట్లాడడానికి ఇష్టపడ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పోరాటం చేస్తున్న జాతులతో చర్చలు జరపడానికి ఇష్టపడలేదు. సరిహద్దు దేశమైన పాకిస్తాన్ ఉగ్రవాదులు ఏప్రిల్ నెల చివరలో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులను మతం (%ుశీబతీఅర్ం తీవశ్రీఱఆస్త్రఱశీబం%) పేరుతో కాల్చి చంపారు. యావత్ ప్రపంచం ఉలిక్కిపడి పాక్ దుశ్చర్యను ఖండించింది. అందుకు భారత ప్రభుత్వం కూడా వెంటనే ప్రతిస్పందించి ఆపరేషన్ సిందూర్ పేరుతో ప్రతీకారం తీర్చుకుంది. శత్రుదేశంపైన పైచేయిగా ఉండి కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనవసర జోక్యంతో భారత్ కాల్పుల విరమణ చేసింది. దానిపై అనేక విమర్శలు వచ్చినా మోడీ ప్రభుత్వం జవాబు చెప్పలేదు. పాకిస్తాన్‌ను మోకాళ్ళ మీద నిలబెడతామని గొప్పలు పోయింది. కానీ ఏమి సాధించారో చెప్పుకోలేకపోయింది. 27 మంది విలువైన ప్రాణాలు పోకుండా కాపాడుకోలేకపోవడం ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రమైన జమ్మూకశ్మీర్‌లో కచ్చితంగా భద్రతా బలగాల వైఫల్యమే. ప్రాణానికి ప్రాణం సమాధానం కాదు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను సాధించేవరకు విశ్రమించేది లేదన్న మోడీ హఠాత్తుగా కాల్పుల విరమణ ప్రకటించడం ఆశ్చర్యకరం. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన ఘనతగా చెప్పుకుంటున్నాడు. కాల్పుల విరమణ ఎందుకు చేయవలసి వచ్చిందో మోడీ ప్రభుత్వం ఈనాటి వరకు చెప్పుకోలేకపోయింది. పార్లమెంటు సమావేశాలు జరపాలన్న డిమాండ్ కూడా తిరస్కరించింది. ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దండకారణ్యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే పనిలో భాగంగా అక్కడ ఉన్న మావోయిస్టులను అనేక మందిని ఎన్‌కౌంటర్ పేర కాల్చి చంపి వారికి మద్దతుగా ఉన్న అమాయక ఆదివాసీలను కూడా పొట్టన పెట్టుకుంది. నేడు మోడీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల జాడలేకుండా చేస్తామని కంకణం కట్టుకొని అనేక దఫాలుగా కాల్పులు జరుపుతూ మావోయిస్టులను ఏరివేస్తున్నది. ఈ సందర్భంగా మావోయిస్టులు ఒక శాంతి చర్చల ప్రతిపాదన చేయగా లటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం దానిని పరిగణించకుండా ఏకపక్షంగా అడవులలో కాల్పులు జరుపుతూనే ఉంది.ఒక రకంగా చెప్తే మావోయిస్టులు అస్త్ర సన్యాసం చేయగా కేంద్ర ప్రభుత్వమే ఒంటరిగా యుద్ధం చేస్తున్నట్లు ఉన్నది. ఈ యుద్ధం ఎవరి కోసం జరుగుతున్నదో సగటు భారతీయుడికి బోధపడడం లేదు. మావోయిస్టులను తుద ముట్టించిన బలగాలను కేంద్ర హోం మంత్రి అభినందించడం విడ్డూరం.ఇది సిద్ధాంతం పైన యుద్ధమా లేక వ్యక్తులతోనా అనేది అర్థం కావడం లేదు. వేల కొద్దీ మావోయిస్టులను మట్టుపెట్టారు. ప్రజాస్వామ్యంలో ఆయుధానికి తావు లేదు. హింసకు స్థానం లేదు.

మావోయిస్టులకు ప్రజాస్వామ్యంపై చర్చ నమ్మకం ఉందా లేదా అనేది మరో చర్చ. కానీ ప్రజాస్వామిక ప్రభుత్వం చర్చలను ప్రతిపాదించకపోయినా కనీసం చర్చలకు అంగీకరిస్తే తన పెద్దరికాన్ని, ఔన్నత్యాన్ని నిలబెట్టుకునేది. దేశంలోనే వామపక్షాలు, మేధావులు ఈ చర్చలను స్వాగతిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం ససేమిరా అంటూ యుద్ధం చేయడం వెనుక దానికున్న ప్రయోజనాలు మనం ఆలోచించాలి. కేవలం అడవుల్లోని ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడం కోసమే. అందుకు అడ్డుగా నిలుస్తున్న మావోయిస్టులపై కక్ష కట్టింది కేంద్ర ప్రభుత్వం. మావోయిస్టుల సమస్యను శాంతి భద్రతల సమస్యగా కాకుండా రాజకీయ, సామాజిక కోణంలో ఆలోచించలేకపోవడమే ఇందుకు కారణం. కేంద్ర ప్రభుత్వమే చొరవ చూపి చర్చల ప్రక్రియకై తెరలేపితే దేశంలోని ప్రజలందరూ స్వాగతించేవారు, అభినందించేవారు.మావోయిస్టు రహిత దేశం, మావోయిస్టులు ఎక్కడున్నా ఏరివేస్తాం లాంటి ప్రకటనలు, నినాదాలు కాదు ప్రజలకు కావలసింది. ఇవేమీ వారి పొట్టనింపవు. ఆదివాసీల ఆకలి తీర్చవు. శాంతి చర్చల్లో మావోయిస్టు ఎజెండా చర్చించి కేంద్ర ప్రభుత్వం తన విధానాల ద్వారా ఏ రకంగా వాటిని అమలు పరుస్తున్నదో వివరించవచ్చు. వారిని ఒప్పించవచ్చు. ఇటు ప్రభుత్వం అయినా అటు మావోలైనా ప్రజలు ముఖ్యంగా ఆదివాసీల సంక్షేమం కోసమే పని చేస్తున్నప్పుడు సంఘర్షణకు తావులేదు. అందుకు ఒప్పుకోని ప్రభుత్వానికి ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నది స్పష్టం.లక్షల కోట్ల రూపాయలు విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే అనేది జగమెరిగిన సత్యం. అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలు నిరాశ్రయులవుతారు. భవిష్యత్తులో పర్యావరణ సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉంది. వేల మంది బలగాలను దింపి దండకారణ్యంపై నలువైపులా దాడి చేసి పిడికెడు మంది మావోయిస్టులకు స్థానం లేకుండా చేస్తున్నది. ఇందులో బలయ్యేది అమాయక ఆదివాసీలే. వారు దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ తమ స్థావరాలను కాళీ చేయడం గమనార్హం. ఒకప్పుడు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన డాక్టర్ బిడి శర్మ వారి జీవితాల్లో ఎంతో మార్పు కోసం తాను ఎన్నో అవమానాల పాలయ్యాడు. భూస్వాముల నుండి, ప్రైవేట్ కంపెనీల నుండి అడవులను, వాటిలోని ఖనిజ సంపదను కాపాడడంలో సఫలమయ్యాడు.అదివాసులకు అనుకణం అండగా నిలిచాడు. కానీ రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పాలక వర్గాల వైపు నేడు నిస్సహాయంగా చూస్తూ ఉంది. మొన్న నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా నక్సలైట్లతో చర్చల ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. రాజ్య హింస, ప్రైవేటు హింస రెండు కూడా ప్రజాస్వామ్యంలో ఖండించదగినవే. మావోయిస్టులు ఏమీ దేశద్రోహులు కారు కదా! వారు కూడా ఈ దేశప్రజల కోసం పోరాడుతున్న వారే. వారితో సైద్ధాంతిక వైరుధ్యం సహజమే. వారి మార్గం ప్రభుత్వాలకు ఆమోదయోగ్యం కాకపోవచ్చు. విదేశాలతో సైతం చర్చలకు సిద్ధమవుతున్న మన దేశం, ఇక్కడే ఉండి, ఇక్కడ ప్రజల సంక్షేమం కోసం తాము ఎంచుకున్న మార్గంలో పోరాడి అలసిపోయి శాంతి చర్చలకు ప్రతిపాదించినా అందుకు మన ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖత వ్యక్తపరచకపోవడం ప్రజాస్వామ్య వాతావరణాన్ని ప్రశ్నిస్తున్నది. వారితో చర్చించి ఒప్పించి వారిని జనజీవన స్రవంతిలో భాగం చేసే అవకాశం ఈ చర్చల ద్వారా ప్రభుత్వానికి ఉంది. అందరినీ మట్టుబెట్టిన తర్వాత శాంతి ప్రక్రియకు అర్థం ఉండదేమో! లేదా ఈ శాంతి చర్చలకు లేదా కాల్పుల విరమణ కోసం కూడా ట్రంప్ మధ్యవర్తిత్వం అవసరమేమో! చర్చలతో ప్రభుత్వ ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది. ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందన్న సత్యాన్ని మన పాలకులు ఏనాటికి గుర్తిస్తాడో? "నువ్వు చెప్పే విషయాన్ని నేను అంగీకరించకపోవచ్చు, కానీ అది చెప్పడానికి నీకు గల హక్కును నా ప్రాణమిచ్చి అయినా కాపాడుతాను' అన్న ఫ్రెంచ్ రచయిత వోల్టేర్ మాటలు మన దేశంలో నీటి మూటలేనా? పాలకులు ఆలోచించాలి.

# కలెక్టర్....ఆదేశాలు బేఖాతర్ కోయిల్ కొండలో...ఆగని ఇసుక

## అక్రమ రవాణా:దిడ్డి ప్రవీణ్ కుమార్



పాలమూరు, జులై 6 మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ కోయిల్ కొండ మండలంలో యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం నేనుసైతం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కోయిల్ కొండ మండలం సూరారం, లింగల్చేడ్, శేరి వెంకటాపూర్, మోదీపూర్ పెద్దవాగుల్లో పగటిపూట అక్రమంగా ఇసుక డంపులు పోసి, రాత్రులలో అక్రమంగా ఇసుకను బెంజ్ లు, టిప్పర్లతో తరలిస్తున్నారని ఆయన తెలిపారు. రాత్రులలో ఇసుక అక్రమ రవాణాలను వెంటనే నిలుపు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. గత నాలుగైదు నెలలుగా కోయిల్ కొండ మండలంలో ఇసుక మాఫియా పదే పదే అక్రమ రవాణాకు తెరలేపిందన్నారు. కోయిల్ కొండలోని దాదాపు ఐదు నుంచి ఆరు అనధికారిక రీచుల నుండి ప్రతి రోజు రాత్రి సమయంలో 20 నుంచి 30 బెంజ్ లు, 10 నుంచి 20 టిప్పర్లతో ఇసుక మాఫియా దర్జాగా ఇసుకను అక్రమ రవాణా చేస్తుందన్నారు.

**కోయిల్ కొండ తహసిల్దార్ పై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**

ఈ ఇసుక అక్రమ రవాణాపై గతంలో తాము పలుమార్లు ఫిర్యాదు చేశామని ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం కోయిల్ కొండ తహసిల్దార్ రాజ గణేష్ పై విచారణకు ఆదేశించిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా కోయిల్ కొండ తహసిల్దార్ రాజ గణేష్ ఈ ఇసుక మాఫియాకు బహిరంగంగా మద్దతు తెలుపుతున్నారని కోయిల్ కొండలో పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా కొందరు పోలీసు, రెవిన్యూ అధికారులు ఇసుక మాఫియాతో కుమ్మక్కై ట్రాక్టర్, బెంజ్ లకు మూడు వేల నుంచి 10 వేల రూపాయలు లంచాలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. సూరారం, లింగల్చేడ్, శేరి వెంకటాపూర్, మోదీపూర్ పెద్దవాగుల్లో రాత్రి వేళలో జేసీబీ లతో లక్షలాది రూపాయల ఇసుకను అక్రమంగా హన్వాడ, నారాయణపేట, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఇకనైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ ఇసుక అక్రమ రవాణాను ఆపాలని ఆయన కోరారు . అంతేకాకుండా ఈ ప్రాంతాల్లో భారీగా ఇసుక డంపులు ఉన్నాయని ఆయన తెలిపారు. లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించి ఇసుక మాఫియా చర్యలు తీసుకునే వరకు నేనుసైతం పోరాడుతుందని తెలిపారు.

# కేంద్రం నుంచి ఏకాణా తేలేని మీరు మాకు లేఖలు రాయడం విడ్డూరం?

## మోడి సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేంది రామచందర్ రావు గారు?

## బీజేపీ చీఫ్ లేఖపై బహిరంగ లేఖ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



11 ఏండ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ ప్రజలను అడుగడునా వంచింది. గత మూడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను విస్మరించి ప్రజల ఆశలపై నీల్లు చల్లారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం%ౌ% విద్వేషాన్ని రెచ్చగొట్టడం%ౌ% అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమి లేదు. రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటి..ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామయణమంత, వింటే భారతమంత. అలాంటి మీరు మా సీఎం గారికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉంది. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తుంది. ఒక వేలు ఇతరుల వైపు చూపితే..నాలుగు వేళ్లు మీ పైపే చూపుతాయన్న ఇంగితాన్ని మరిచిన మీకు మీ హామీల ఉల్లంఘనను గుర్తు చేస్తున్నాం.

60 ఏండ్లు దాటిన సన్న చిన్నకారు రైతులకు నెలకు పింఛన్లు ఇస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల ప్రణాళికలో పేజీ నెం. 13 లో ప్రామిస్ చేశారు? అమలు చేశారా? ఎంత మంది రైతన్నలకు పింఛన్లు ఇచ్చారు?

పంట పెట్టుబడి సహాయం కోసం రైతులకు ఏడాది ఇచ్చే రూ.6 వేల కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతామని ప్రగల్బాలు పలికారు? పెంచిన పాపన పోయారా?

తెలంగాణ కోసం వందలాది మంది విద్యార్థులు బలిదానం తీసుకుంటే తెలంగాణ ఇవ్వడాన్ని పార్లమెంట్ లో ప్రధాన మంత్రి మోడీ తప్పు పట్టడం పై మీ స్టాండ్ ఏంటి..? దానిని తప్పు అంటారా..? సమర్థిస్తారా..?

తెలంగాణకు 11 సంవత్సరాల్లో ఏం చేశారు..? తెలంగాణ కు ఒక్క రూపాయి రాకపోతే మీరు కానీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేశారు..

కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తి చేస్తామని పదేండ్ల కింద ప్రామిస్ చేశారు? ఇప్పటికే 10 లక్షల ఉద్యోగ ఖాలీలు అట్లనే ఉండటం వాస్తవం కాదా?

పదకొండేండ్లలో దేశంలో ఒక్క రేషన్ కార్డును ఇవ్వని దుస్థితి మీది కాదా? పైగా దేశంలో ఒక కోటి 31 లక్షల మందికి రేషన్ బియ్యం ఎగ్గోట్టిన పాపం మీది కాదా?

మీ ఏలుబడిలో నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయినా.. వికలాంగులు, వృద్దులు, వితంతువులకు ఇచ్చే సామాజిక పింఛన్లను పదకొండేండ్లుగా పెంచకుండా అన్యాయం చేసింది మీరు కాదా? రైళ్లలో ఈ వర్గాలకు రాయితీలు ఎత్తేసిన అమానవీయులు మీరు కాదా?

లీటర్ పెట్రోల్ ధరను రూ.70 నుంచి రూ. 110 కి పెంచింది మీరు కాదా? లీటర్ డిజిల్ రూ. 50 నుంచి రూ. 100 కి పెంచిది మీరు కాదా? గ్యాస్ బండ ధరను రూ.400 నుంచి రూ.1100 చేసింది మీరు కాదా?

2014 ఎన్నికల ప్రచారంలో ధరల పెరుగుదలపై మోసలి కన్నీరు కార్చిన మీరు అధికారంలో కి వచ్చి ధరలను అమాంతం ఎందుకు పెంచారు? డాలరు 60 రూపాయలున్నప్పుడు గుండేలు బాదుకున్న మోడి..ఇప్పుడు డాలరు 84 రూపాయలయ్యింది. ఎందుకో మాట్లాడరు?

ప్రతి ఇంటికి రూ. 15 లక్షలు పంచుతామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఓట్లేయించుకుని..ఇప్పుడు సడిసప్పుడు చేయంది మీరు కాదా?

సెస్ ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతి రోజు వేయి కోట్లు సంపాదిస్తూ ప్రజల నడ్డి విరుస్తుంది మీ ప్రభుత్వం కాదా?

రైల్ల టికెట్ల ధరలు పెంచిది మీరు కాదా?

యూపీలో 26 వేలు, ఎంపీ లో 22 వేలు..ఇలా దేశంలో లక్ష ప్రభుత్వ పాఠశాలలను మూసేసింది మీ ప్రభుత్వం కాదా?

పీఎం ఫసల్ బీమా పథకంలో కేంద్ర వాటా తగ్గించి రైతులకు భారంగా మార్చింది మీరు కాదా?

2022 లోపు అందరికి ఇండ్లు, టాయిలెట్లు, నల్లా కనెక్షన్లు ఇస్తామని హమీ ఇచ్చారు? ఇచ్చారా మరి?

తప్పుడు జీఎస్టీ, తప్పుడు ఆర్థిక విధానాలతో రాష్ట్రలకు నష్టం చేస్తున్నది మీరు కాదా?

రూ. 130 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రతి ఏటా వడ్డీలకే రూ. 12 లక్షల కోట్లు చెల్లిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుంది మీరు కాదా?

విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు, రాజకీయ నియంత్రుత్వం, ఆర్థిక వ్యవస్థలో కార్పోరేట్ల పెత్తనం, మత ఆదిపత్యం, కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, అధికార కర్కషత్వం తప్ప మోడి హాయంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డయా?

మీ తీరు వల్ల తెలంగాణ రెండు రకాలుగా నష్టపోతుంది. ఒక వైపు మీ విధానాల వల్ల తెలంగాణ ప్రజలు నష్టపోతుంటే..విభజన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను దగా చేస్తున్నది మీరు కాదా?

కాజీపేట కు రావాల్సిన రూ. 20 వేల కోట్ల కోచ్ ఫ్యాక్టరిని గుజరాత్ కు తరలించి తెలంగాణ పొట్ట గొట్టింది మీరు కాదా?

ఐటీఐఆర్ ను రద్దు చేసి యువతకు అన్యాయం చేసింది మీరు కాదా?

పాలమూరు - రంగా రెడ్డి ఎత్తిపోతల కి జాతీయ హెూదా ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తుంది మీరు కాదా?

పోలవరం ముంపు తో సంబంధం లేని అయిదు పంచాయతీలను ఏపీ లో విలీనం చేసి భద్రాద్రి రామయ్య భూములును ఏపీకి అప్పనంగా అప్పగించింది మీరు కదా?

కోట్ల రూపాయల ఖర్చుతో రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని గొప్పలు చెప్పే మీకు.. భద్రాద్రి రాముడికి 17 కిలోమీటర్ల దూరంలోని పాండురంగాపురం స్టేషన్ కనపడదా?

మూసి ప్రక్షాళన కోసం మోడి సర్కార్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి మంజూరు చేయకున్నా మూతి మూసుకుంది మీరు కాదా?

గంగా ప్రక్షాళన కోసం మోడి ప్రభుత్వం గత ఎనిమిదేల్లలో 10,792 కోట్లు మంజూరు చేసింది. మరో 36 నదుల ప్రక్షాళన కోసం ఆరు వేల కోట్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాని ఆ జాబితాలో మూసి లేకపోవడం మీ అసమర్థత కాదా?

హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-నాగ్‌పూర్ రూట్లలో ఇండ్రస్టియల్ కారిడార్, ఢిఫెన్స్ కారిడార్ ఏర్పాటు అన్నారు..అయ్యిందా?

కృష్ణా జలాల్లో నీటి వాట తెల్చకుండా నాన్చుతుంది మీరు కాదా?

సిరిసిల్లలో మెగా పవర్లూం క్లస్టర్ ఏర్పాటును పట్టించుకోనిది మీ కేంద్ర ప్రభుత్వం కాదా?

తెలంగాణకు ఐఐఎం ఇవ్వకుండా మోసం చేసింది మీరు కాదా?

వెనకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన %దీ=+ఖీ% నిధులు తెలంగాణ కు ఎగ్గోటింది మీరు కాదా?

ఇలా అడుగడునా తెలంగాణ ప్రజలను వంచించి..వట్టి లేఖలు రాస్తే ప్రయోజనం లేదు. చేతనైతే మోడిగారికి లేఖ రాసి..ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చండి. అంతే గాని ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం అప్పుడే అన్ని చేసేయాలని మీరు లేఖలు రాయడం మీ గుడ్డి ద్వేషానికి అద్దం పడుతోంది.

# టేకాఫ్‌కు ముందు కాక్‌పిట్‌లో కుప్పకూలిన పైలట్..

బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఎయిర్ ఇండియాకు చెందిన విమానం మరికాసేపట్లో టేకాఫ్ అవుతుందనంగా కాక్‌పిట్‌లో పైలట్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన సిబ్బంది పైలట్‌ను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీకి వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ూ×2414 బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో సిద్ధంగా ఉంది. టేకాఫ్‌కు కొద్దిసేపటి ముందు పైలట్ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన సిబ్బంది పైలట్‌ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పైలట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. అతను వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి వెల్లడించారు. ఈ ఘటనతో ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీకి రావాల్సిన విమానం ఆలస్యమైంది. ఎయిర్‌లైన్స్ కాక్‌పిట్ సిబ్బందిలోని మరో సభ్యుడు పైలట్ బాధ్యతలు తీసుకున్నట్లు సదరు అధికారి తెలిపారు. 'జులై 4న తెల్లవారుజామున ఢిల్లీకి చేరుకోవాల్సి ఎయిర్ ఇండియా విమానం ఆలస్యమైంది. మా పైలట్లలో ఒకరికి వైద్యపరమైన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. వెంటనే అతడిని స్థానికి ఆసుపత్రికి తరలించాం. అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. వైద్యులు పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది' అని ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు.

# జునోటిక్ వ్యాధులతో జర జాగ్రత్త !

అనాదిగా మనిషికి, పశుపక్ష్యాదులకు మధ్య అవిభాజ్య సంబంధం బలపడింది. గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో ఎద్దు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, పిల్లులు, బాతులు, పక్షులు, గుర్రాలు, పందులు, కుందేళ్లు మొదలైన పెంపుడు జంతువులు భాగమై ఉంటాయి. ఈ పెంపుడు జంతువులతో మానవులు ప్రేమను పంచుకుంటూ, వాటిని కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వాటి ఆలనాపాలనా చూసుకుంటూ, ఎత్తుకొని ముద్దు చేస్తూ, భుజాన వేసుకొని తిరుగుతూ ఉంటారు. ఇలాంటి సాదు జంతువులు వ్యాధికారక సూక్ష్మజీవులైన బ్యాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులతో ఇన్ఫెక్ట్ అయితే ఆయా జంతువుల నుంచి మానవులకు కొన్ని ప్రమాదకర వ్యాధులు సంక్రమిస్తాయి. ఈ విధంగా జంతువుల నుంచి మనుషులకు (జునోటిక్) లేదా మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే (రివర్స్ జునోటిక్) వ్యాధులను "జునోటిక్ వ్యాధులు"గా పిలుస్తాం. దాదాపు 130 రకాల సూక్ష్మజీవులు, 60 వరకు పరాన్నజీవుల వల్ల దాదాపు 250 రకాల జునోటిక్ వ్యాధులు సోకుతాయని వెల్లడయ్యింది. . ప్రపంచవ్యాప్తంగా 114కు పైగా దేశాల్లో జునేటిక్ వ్యాధుల బెడద అధికంగా నమోదు అవుతున్నాయి. ప్రతి 10 వ్యాధుల్లో 6 జునోటిక్ సంబంధ వ్యాధులే ఉన్నాయని తెలుస్తున్నది. జునోటిక్ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించే వేదికలుగా ప్రతి ఏట 06 జూలై రోజున "ప్రపంచ జునోసిస్ దినం (వరల్డ్ జునోసిస్ డే)" పాటించనట ఆనవాయితీగా మారింది. 06 జూలై 1885 రోజున "లూయీ పాశ్చర్" అను ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు తొలిసారి పిచ్చి కుక్క కరిచిన వ్యక్తికి ఆంటీ రాబిస్ టీకా ఇవ్వడం జరిగింది. ఈ విప్లవాత్మకమైన ఘనతకు గుర్తుగా ప్రతి ఏట 06 జూలైన ప్రపంచ జునోసిస్ దినం పాటించడం పరిపాటి అయ్యింది. ప్రపంచ జునోసిస్ దినం-2025 ఇతివృత్తంగా "ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం : జునోటిక్ వ్యాధులను నిరోధించడం (వన్ వరల్డ్, వన్ హెల్త్ : ప్రివెంట్ జునోసిస్)" అను అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం 61 శాతం వ్యాధులు జునోటిక్ సంబంధమైనవే అని, దాదాపు 1400 వ్యాధికారక సుక్ష్మజీవులు లేదా పాథోజెన్స్ పలు రకాల జంతువులను ఇన్ఫెక్ట్ చేస్తాయని, గత దశాబ్ద కాలంలో కరోనా లాంటి 75 శాతం కొత్త జునోటిక్ వ్యాధులే ఉన్నాయని తేల్చారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 మిలియన్ల ప్రజలు సాదు జంతువులతో సహజీవనం చేస్తున్నారు. ఈగలు, దోమలు, పేలు, కీటకాలతో కూడా జునోటిక్ వ్యాధులు సంక్రమించవచ్చు. గతంలో మిలియన్ల ప్రజల మరణాలకు కారణం అయిన బొవైన్ టిబీ, బుబోనిక్ ప్లేగ్, గ్లార్స్, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు కూడా జునోటిక్ సంబంధమైనవా మాత్రమే అని తెలుసుకోవాలి.

ప్రత్యక్షంగా వ్యాధికారక బ్యాక్టీరియా లేదా వైరస్ సోకిన పెంపుడు జంతువుల లాలాజలం, మూత్రం, మలం, రక్తం, శ్లేష్మం లాంటివని మనుషులు తాకినపుడు జునోటిక్ వ్యాధులు సోకుతాయి. పెంపుడు జంతువులను తాకినా, సమీపంలో గడిపినా, గోర్లతో గీకినా కూడా ఈ వ్యాధులు రావచ్చు. కలుషిత, పూర్తిగా ఉడకని ఆహారం (మాంసం, గుడ్లు, పాలు, జంతువులు ముట్టిన పండ్లు) తీసుకున్నపుడు కూడా ఈ వ్యాధులు రావచ్చు. పచ్చి పాలు తాగినా జునేచిక్ వ్యాధులు రావచ్చని, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులకు కూడా జునోటిక్ వ్యాధులు సులభంగా సోకుతాయి. భారత్‌లో జునోటిక్ వ్యాధుల బెడద అధికంగా కనిపిస్తున్నది. సాదు జంతువులు, జంతు ప్రయోగశాలలు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, పశు వైద్యులు, చర్మం/తోళ్ళ పరిశ్రమలు, ధాన్య గిడ్డంగులు జునోటిక్ వ్యాధులకు కారణాలుగా నిలుస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. పాడి పంటలు, సాదు జంతువులే జీవనోపాధులుగా గడుపుతున్న పేద కుటుంబాలకు జునోటిక్ వ్యాధుల సమస్యలు అధికంగా ఉంటున్నాయి. జునోటిక్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. జంతువులను తాకిన ప్రతిసారా చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి. దోమలు, ఈగలు లాంటివని రాకుండా జాగ్రత్త పడాలి. పచ్చి పాలు తాగడం మానేయాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి. వంట సామాగ్రిని శుభ్రంగా కడగాలి. చనిపోయిన జంతువులను భూమిలో పాతి పెట్టాలి. జంతువులను తాకు సందర్భాల్లో మాస్కులు, చేతి గ్లౌజులు ధరించాలి. అధిక కాలం ఫ్రిజ్‌లో నిలువ ఉంచిన ఆహారాన్ని తీసుకోరాదు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి. జంతు మలమూత్రాలతో నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. త్రాగే నీటిని మరిగించి వాడాలి. గర్భిణులు, శిశువులు, వృద్ధులు, అవయవ మార్పిడి చేయించుకున్న వారు, మధుమేహం గల వారు, ఆల్కహాల్ సేవించే వారు జునోటిక్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు జంతువులతో జాగ్రత్తగా మసులుకుంటూ, జీవనోపాధులను పొందుతూ, జునోటిక్ వ్యాధులకు దూరంగా, ఆరోగ్యకర కుటుంబాలకు దగ్గరగా జీవిద్దాం, జంతు సంబంధ వ్యాధులను పొలిమేరలు దాటిద్దాం.

# మహోన్నత పార్లమెంటేరియన్

భారత దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందిన నేత జగ్జీవన్ రామ్. అతి చిన్న వయస్సులో (27 ఏళ్లకే) శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యి రికార్డు సృష్టించిన ప్రజానాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, బాబూ జగ్జీవన్ రాం. పొలిటికల్ కింగ్ మేకర్‌గా రాజకీయంలో రాణించి, అధికారం కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసమే పనే చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. యాభై ఏళ్ళు పార్లమెంట్‌లో సభ్యునిగా కొనసాగిన సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, ఛాందా గ్రామంలో శిబిరం, బసంతి దేవి దంపతులకు జగ్జీవన్ జన్మించారు. ఆయన ఒక పేద దళిత కుటుంబంలో జన్మించడంతో ఎన్నో అవమానాలను, ఛీత్కారలను ఎదుర్కొన్నారు. చిన్ననాడే తండ్రి చనిపోవడంతో సాంఘిక, ఆర్థిక ఇక్కట్ల మధ్య తల్లి వసంతీదేవి సంరక్షణలో తన చదువు కొనసాగించారు. రాత్రింబవళ్ళు భోజ్‌పురితో పాటు హిందీ, ఇంగ్లీషు, బెంగాలి, సంస్కృత భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఇంటర్, కలకత్తా విశ్వ విద్యాయం నుంచి డిస్టింక్షన్‌లో బిఎస్సీ డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రు దయ్యారు. పీజీ చదువు పూర్తి చేశారు. కార్మికుల కోసం పోరాడి 35వేల మంది కార్మికులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అనేకమంది జాతీయ నాయకుల దృష్టిలో పడ్డారు.ఆయన జీవితకాలం 78 ఏళ్ళు అయితే అందులో 52 ఏళ్ళు రాజకీయ జీవితం గడిపారు.1952లో భారత రిపబ్లిక్ తొలి లోక్‌సభ ప్రవేశించిన జగ్జీవన్‌రామ్ వరుసగా ఎనిమిది సార్లు గెలిచారు. ఏకధాటిగా 33 సంవత్సరాలు కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. మొదటి శ్రేణి పార్లమెంట్ రియన్‌గా నిలిచారు. మంత్రి మండలిలో అతి చిన్న వయసుడ్కైన జగ్జీవన్‌రామ్‌ను అందరూ 'బేబి మినిష్టర్' అని పిలిచేవారు. ప్రజలంతా ప్రేమతో 'బాబుజీ' అని పిలిచేవారు.వ్యవసాయ శాఖ మంత్రిగా, ఆహార శాఖ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో సేవలనందించిన ప్రగతిశీలి ఆయన. దామోదరం సంజీవయ్యను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చెయ్యటంలో కీలకపాత్ర పోషించారు. 1942లో కాంగ్రెస్ లో చేరి, జగ్జీవన్ 1969లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 1977లో ఇందిరా గాంధీతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' పార్టీ ఏర్పాటు చేశారు.ఇంద్రాణిదేవితో బాబుజీకి 1935 జూన్ 1న వివాహం జరిగింది. ఇంద్రాణి కూడా స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆయన కుమార్తె మీరాకుమార్ తండ్రి ఆదర్శాలతోనే పెరిగి, ఆయన బాటలోనే కేంద్రమంత్రిగా, లోక్‌సభ స్పీకర్‌గా దేశానికి సేవలందించారు.బాబుజీ గొప్ప రచయిత అన్న సంగతి చాలా మందికి తెలియదు. ఆయన హిందీలో, ఇంగ్లీషులో రచనలు చేశారు. "భారత దేశంలో కులం సవాళ్ళు", " జీవన సరళి వ్యక్తిత్వ వికాసం" అను రెండు విశిష్ట గ్రంథాలను రాశారు. ఆయన గొప్ప అధ్యయనశీలి. ఉజ్జయినిలోని విక్రమ విశ్వ విద్యాయం 1967లో జగ్జీవన్‌రామ్ కు 'డాక్టర్ ఆఫ్ సైన్స్' గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆయన సేవను మెచ్చిన కాన్పూర్ విశ్వవిద్యాయం 1968లో డాక్టరేట్‌తో సత్కరించింది. జగ్జీవన్ రామ్ అమూల్యరత్నం" అని గాంధీ ఒక సందర్భంలో రాశారు. 1986 జూల్కె 6వ తేదీన బాబూజీ తన తుదిశ్వాస విడిచారు. బాబు జగ్జీవన్ రామ్ వరుసగా ప్రజాప్రతినిధిగా, భారత దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన క్యాబినెట్ మంత్రిగా రికార్డు సృష్టించారు. ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా 1946 నుండి 1952 సంవత్సరం వరకు ఉన్నారు. ఆయన 1952 నుండి 1956 సంవత్సరం వరకు కేంద్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు.1956 నుండి 1962 వరకు కేంద్ర రవాణా, రైల్వే శాఖ మంత్రిగా పనిచేశారు.1962 నుండి 1963 సంవత్సరం వరకు ఆయన కేంద్ర రవాణా మరియు సమాచార శాఖ మంత్రిగా ఉన్నారు. 1966 నుండి 1967 సంవత్సరం వరకు కేంద్ర కార్మిక, ఉపాధి మరియు పునరావాస శాఖ మంత్రిగా పని చేశారు. 1967 నుండి 1970 వరకు కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. 1970-1974, 1977 - 1979 కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్నారు.1974 నుండి 1977 వరకు కేంద్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. సెప్టెంబర్ 1976 నుండి 1983 ఏప్రిల్ వరకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా పని చేశారు. భారత ఉప ప్రధాన మంత్రిగా, 1977 మార్చి 24 నుండి 1979 జూలై 28 వరకు విధులు నిర్వర్తించారు.

# టీకాల అవిష్కరణకు ఆద్యుడు

**టీకాల ఆవిష్కారానికి ఆద్యుడు లూయీ పాశ్చర్. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. లూయీ పాశ్చర్ తయారు చేసిన ఏంటి రేబీస్ వాక్సిన్ని మొట్టమొదటి సారిగా 1885 జూలై 6న వాడారు. ఆంత్రాక్స్, రబీస్ తదితర వ్యాధులకు మందులను కనిపెట్టడంలో మూలపురుషుడై అవిరళ కృషి సల్పిన సూక్ష్మజీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్. 19 వ శతాబ్దంలో గాలి సోకడం వల్ల అంటువ్యాధులు వస్తాయని నమ్మేవారు. గాలిలో రోగకారక క్రిములని మోసుకొచ్చే వస్తువుల వల్ల అంటు వ్యాధులు కలుగు తాయని అప్పుడు ఎవరికీ తెలీదు. సొంత కుటుంబంలో జరిగిన విషాద సంఘటనలు, పాశ్చర్ తన పరిశోధనలను కలరా, మశూచి వ్యాధులకు మూలమైన వ్యాధి కారకాలను కనుగొనే దిశలో కొనసాగేట్లు చేశాయి. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా "వ్యాక్సి నేషన్" ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. పాశ్చర్ తన ప్రయోగాలను ఉపయోగించి సూక్ష్మజీవులు వాస్తవానికి ఇతర సూక్ష్మజీవుల నుండి ఉత్పత్తి అవుతాయని, ఊరికే గాలిలోంచి ఊడిపడవని నిరూపించారు.** నేడు లక్షలాది అంటు రోగాలను తగ్గించేందుకు మన ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో మందులున్నాయి. దానికి ఎంతో కృషి సల్పిన, నేటికీ నిత్యం శ్రమిస్తున్న ఎంతో మంది సూక్ష్మ జీవశాస్త్రవేత్తలకు లూయీ పాశ్చర్ వంటి వారు ఏర్పరిచిన శాస్త్రీయ విధానమే మూలాధారం. లూయీ పాశ్చర్ (డిసెంబరు 27, 1822 %-% సెప్టెంబరు 28, 1895) ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలు ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు "పాశ్చరైజేషన్" అంటారు. కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. పాశ్చర్ కొన్ని అద్భుత ప్రయోగాలు చేసి సూక్ష్మ జీవులు ఒకదాన్నుండి ఒకటి పుడతాయని, గాల్లోంచి ఊడి పడవని నిరూపించాడు. ఆయన ప్రతిపాదించిన రోగకారక క్రిమి సిద్ధాంతం (+వతీవ్ ప్రవశీతీఎ శీట ఎఱంముంవ) వైద్య శాస్త్రంలో ఒక విప్లవాత్మకమైన భావనగా చెప్పుకోవచ్చు. అంతేకాక ఆయన వ్యాధి యొక్క వ్యాప్తిని అరికట్టేందుకు ఆస్పత్రులలో చేతులు కడుక్కోవడం వంటి పరిశుభ్రతా పరమైన పద్ధతులు ప్రవేశ పెట్టాడు. పాశ్చర్ అత్యంత సునిశితమైన, క్రమబద్ధమైన ప్రయోగాలు చేసి ఎన్నో ప్రమాద కరమైన సూక్ష్మజీవులను కనుగొన్నారు. ఆ సూక్ష్మజీవులని అరికట్టే వాక్సీన్ లు రూపొందించి మనుషులనే కాక, జంతువులను కూడా ఎన్నో భయంకరమైన వ్యాధుల నుంచి కాపాడారు. పాశ్చర్ 1822 సంవత్సరం డిసెంబరు 27న ఫ్రాన్స్ లోని డోల్ గ్రామంలో జన్మించాడు. పాశ్చర్ పాఠశాలకు వెళ్ళకుండా కొంతవరకు విద్యావంతుడయ్యాడు. చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనపరిచేవాడు. తల్లిదండ్రులతో పాటు ఇరుగుపొరుగు వారివి, స్నేహితులవి బొమ్మలు పెయింట్ చేశాడు. గణితం, భౌతిక, రసాయనిక శాస్త్రాలంటే ఇష్టమున్న పాశ్చర్ ఉపాధ్యాయ జీవితాన్ని గడపాలను కొనేవాడు. పదహారేళ్ల వయసులో కాలేజీ చదువు కోసం పారిస్ లో అడుగుపెట్టాడు. డాక్టరేట్ పూర్తిచేసి 1848లో స్ట్రాస్ బర్గ్ విశ్వ విద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కూతురు మేరీ లారెంట్ ను పెళ్ళిచేసుకోగా, అయిదుగురు పిల్లలు పుట్టినా, టైఫాయిడ్ వల్ల ఇద్దరు, మశూచి వల్ల ఒకరు, ముగ్గురు మరణించారు. పాశ్చర్ అంగారక పదార్థాలు ధ్రువిత కాంతిని ఏ విధంగా విచలనం చెందిస్తాయో అధ్యయనం చేసి "స్టీరియో కెమిస్ట్రీ" అనే కొత్త రసాయన శాస్త్రాన్ని రూపొందించారు. తరువాత తన పరిశోధనలను పులియడం (ఫెర్మెంటేషన్ ) వంటి అంశాలపై కొనసాగించి సూక్ష్మక్రిములపై అనాదిగా ఉన్న భావాలను ఖండించి కొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. ద్రాక్షసారా (వైన్) వల్ల వచ్చే వ్యాధులు, నిల్వచేసే పద్ధతులు, వెనిగర్ తయారీ మొదలైన అనేక అంశాలపై కొత్త విషయాలు కనుగొన్నాడు. రేబీస్ అనేది వైరస్‌ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం యొక్క రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుదు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు. ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు. పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు. రెండు సార్లు గుండె పోటు, తరువాత పక్షవాతం వచ్చినా జీవితాంతం పరిశోధన చేసి మానవాళికి వెలకట్టలేని సేవ చేసిన పాశ్చర్ 1895 సెప్టెంబరు 28న పరమ పదించారు. లూయిస్ పాశ్చర్ జ్ఞాపకర్థంగా ఆయన మరణించిన రోజైన సెప్టెంబరు 28న ప్రపంచ రేబీస్ దినోత్సవం జరుపుకుంటారు.

# హైదరాబాదీ క్రికెట్ ఆల్ రౌండర్ జయసింహ

భారత దేశంలో క్రికెట్ అంతగా ప్రాచుర్యం పొందని రోజుల్లోనే స్టైలిష్ క్రికెటర్ గా తెరపైకి వచ్చిన సాటిలేని మేటి హైదరాబాదీ క్రికెట్ లెజెండ్ ఎం. ఎల్.జయసింహ. పదిహేనేళ్ల వయసులోనే హైదరాబాద్ జట్టు తరపున ఆంధ్రప్రదేశ్ జట్టుపై ఆడిన తొలి మ్యాచ్ లో తొంభై పరుగులు సాధించి, అందరి దృష్టినీ ఆకర్షించాడు. క్రికెట్ ప్రపంచంలో "కలివేటెడ్ స్టైలిస్ట్"గా గుర్తింపు పొందిన ఎం.ఎల్.జయసింహాగా చిరపరిచితులైన మోటగానహళ్ళి లక్ష్మీనరసు జయసింహ సికింద్రాబాద్ లో 1939 మార్చి 3న జన్మించాడు. ఆయన చదువు సంధ్యలన్నీ ఇక్కడే సాగాయి, హైదరాబాద్ జట్టు తరఫునే ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో అరంగేట్రం చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.... ఇలా అన్ని అంశాల్లోనూ రాణించి ఆల్ రౌండర్‌గా సత్తా చాటుకున్నాడు. క్రికెట్లో ఇప్పటి రికార్డులతో పోల్చి చూస్తే జయసింహ రికార్డులు పెద్దగా అనిపించక పోవచ్చు. అయితే, అప్పటి పరిస్థితుల్లో ఆయన సాధించిన రికార్డులు తక్కు వేమీ కాదు. అప్పట్లో ఆధునిక క్రికెట్ కోచింగ్ సాకర్యాలు అంతంత మాత్రమే. ఇప్పటిలా అప్పట్లో క్రికెటర్లకు ఆకర్ష ఆకర్షణీయమైన ఆదాయావకాశాలు ఉండేవి కాదు. అలాంటి పరిస్థితుల్లో రాణించడం అంత తేలిక కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో తొలి మ్యాచ్లోనే తొంభై పరుగులతో శుభారంభం చేసిన జయసింహ, ఆ తర్వాత మద్రాస్, మైసూరు జట్లతో ఆడిన మ్యాచ్లలో సెంచరీలు కొట్టాడు. అదే సీజన్లో రంజీ మ్యాచ్ లలో బౌలర్‌గా కూడా రాణించి, ఇరవై వికెట్లు తీసి, 1959లో ఇంగ్లండ్ కు వెళ్లిన భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించు కున్నాడు. లార్డ్స్ మైదానంలో తొలి అంతర్జాతీయ టెస్ట్ ఆడాడు. తొలి టెస్ట్ లో విఫలమైనా, ఆ తర్వాతి రెండు టెస్ట్ మ్యాచ్ లలోనూ రాణించి, క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. ఒక టెస్ట్ మ్యాచ్ లో వరుసగా ఐదురోజులూ బ్యాటింగ్ చేసిన తొలి క్రికెటర్ గా జయసింహ ఘనత సాధించాడు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి క్రికెటర్ జయసింహ అయితే, ఈ ఘనత సాధించిన రెండో భారత క్రికెటర్ రవిశాస్త్రి. ఆస్ట్రేలియా జట్టుపై 1960లో కలకత్తాలో ఆడిన మ్యాచ్ లో జయసింహ తొలిరోజు ఆట ముగిసే సమయంలో బ్యాటింగ్ ప్రారంభించాడు. రెండో రోజు ఇరవై పరుగుల వద్ద ఉండగా, ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. సెకండ్ ఇన్నింగ్స్ లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి మళ్లీ బ్యాటింగ్ అవ కాశం వచ్చింది. నాలుగో రోజంతా బ్యాటింగ్ చేసి 59 పరుగులు చేశాడు. చివరిగా ఐదో రోజు 74 పరుగుల వద్ద ఔటయ్యాడు, రెండేళ్ల తర్వాత పాకిస్తాన్ జట్టుపై కాన్పూర్ లో ఆడిన టెస్ట్ మ్యాచ్ లో ఒక సింగిల్ రన్ కోసం తొందర పడి 99 పరుగుల వద్ద ఔటయ్యాడు. తొలి నాళ్లలో మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మన్ గా ఉన్న జయసింహ, క్రమంగా ఓపెనర్‌గా ఎదిగాడు. ఓపెనర్‌గానే ఇంగ్లాండ్, శ్రీలంక జట్లపై సెంచరీలు చేశాడు. వెస్ట్ ఇండీస్ పై 1970 - 71 లో చివరి టెస్ట్ సిరీస్ ఆడిన జయ సింహ, జూనియర్లకు మార్గదర్శిగా ఉండేవాడు. ఆటలో జయసింహ ఇచ్చిన సలహాలు విలువైనవని మాజీ కెప్టెన్ అజిత్ వాడేకర్ కొనియాడటమే ఇందుకు నిదర్శనం. మరో మాజీ కెప్టెన్ నవాబ్ మహమ్మద్ మన్సూర్ అలీఖాన్ పటౌడీ (టైగర్ పటౌడీ) సైతం జయసింహ నాయకత్వంలో పలు మ్యాచ్ లు ఆడాడు. 'లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ బ్యాటింగ్ శైలిలో జయసింహనే గురువుగా పరిగణించేవాడు. క్రికెటర్ గా విరమించుకున్నాక కొన్నాళ్లు సెలెక్టర్ గా, శ్రీలంక పర్యటనలో భారత జట్టుకు మేనేజర్ గా వ్యవహరించాడు. కొన్నాళ్లు కామెంటేటర్ గానూ ఆటతో బాంధవ్యాన్ని కొనసాగించిన జయసింహ, 1999 జూలై 6న లంగ్ కేన్సర్ తో సైనిక్ పురిలోని తన నివాసంలో కన్ను మూశాడు. జయసింహ 39 టెస్టు మ్యాచులలో 2056 పరుగులు చేసి, 30.68 బ్యాటింగ్ సరాసరి సాధించాడు.3 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు సాధించి, 129 అత్యధిక స్కోరు సాధించాడు. అలాగే 2097 బంతులు బౌలింగ్ చేసి, 92.11 బౌలింగ్ సరాసరితో 9 వికెట్లు సాధించాడు. 54 పరుగులు ఇచ్చి 2వికెట్లు తీసుకున్నట్లు, 27 క్యాచ్ లు పట్టినట్లు నమోదై ఉంది. అలాగే 245 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ లు ఆడి, 37.44 బ్యాటింగ్ సరాసరితో 13,526 పరుగులు చేసి, 359 అత్యధిక స్కోరుతో 33 సెంచరీలు, 65 అర్ధ శతకాలు సాధించాడు. 37771 బంతులు వేసి, 431 వికెట్లు పడగొట్టి, 29.86 సరసరితో 3 మ్యాచుల్లో... ఒక ఇన్నింగ్స్ లో 10 వికెట్లు, 18 మ్యాచుల్లో... ఇన్నింగ్స్ లో 5వికెట్లు తీసి, 45పరుగులు ఇచ్చి 7వికెట్లు ఇన్నింగ్స్ లో తీసిన, 157 క్యాచ్ లు పట్టిన రికార్డు సొంతం చేసుకున్నాడు.

# జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 6**
జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పట్టణ బిజెపి అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జయంతి రోజున తన జ్ఞాపకంగా మొక్కలను నాటారు. ఈసందర్భంగా సప్పిడి నరేష్ మాట్లాడుతూ భారతదేశం కి స్వాతంత్రం వచ్చిన తరువాత అప్పటి దేశ ప్రధాని నెహ్రూ దురాలోచన కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తి హోదా ఇవ్వడాని నిరసిస్తూ పాదయాత్ర చేస్తున్న తరుణంలో అప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో బంధించి కాంగ్రెస్ ప్రభుత్వమే హత్య చేయించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీక్షితులు రోడ్డ మోహన్. పట్టణ ప్రధాన కార్యదర్శులు రంగు శ్రీనివాస్. కర్రావుల వినయ్. పట్టణ ఉపాధ్యక్షుడు పోతునురి రాజేందర్, నాయకులు ఎర్రోజుల శ్రీనివాస్, ఓం ప్రకాష్, గాదె రాములు తదితరులు పాల్గొన్నారు.

# అఫ్ఘన్ తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించిన మొదటి దేశంగా రష్యా



ఆఫ్ఘనిస్తాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని రష్యా అధికారికంగా గుర్తించింది. దీంతో ఆ అఫ్ఘన్‌లో తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించిన మొదటి దేశంగా రష్యా నిలిచింది. ఈనెల 3న ఆఫ్ఘనిస్తాన్ కొత్త రాయబారి సమర్పించిన ఆధారాలను అంగీకరించినట్టు రష్యా తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి కాబూల్‌లో.. ఆఫ్ఘనిస్తాన్‌లోని రష్యా రాయబారితో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. "దీనిని మేము స్వాగతిస్తున్నాం. ఇది సానుకూల ముందడుగు. ఇది రష్యాతో మా సంబంధాన్ని మెరుగుపరుస్తుంది" అని ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకి అన్నారు. తాలిబాన్ దౌత్యవేత్త గుల్ హసన్.. మాస్కోలో కాబూల్ రాయబారి పాత్రను స్వీకరించిన కొద్దిసేపటికే ఈ చర్య రావటం గమనార్హం. 2021లో తాలిబాన్లు ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారాన్ని చేజిక్కించుకున్న విషయం విదితమే.

# టిబెట్ విషయంలో జోక్యం వద్దు!

బీజింగ్ : టిబెట్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని చైనా, భారత్‌కు సూచించింది. టిబెట్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడాన్ని నిలిపివేయాలని, అలాగే చైనాతో అభివృద్ధి సంబంధాలు దెబ్బతినకుండా చూడాలని ఆశిస్తు న్నట్లు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ ఒక ప్రకటన జారీ చేశారు. తన మాటలు, చేతల విషయంలో భారత్ అప్రమత్తతతో వ్యవహరించాలని ఆశిస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొంది. చైనా అంతర్గత వ్యవహారాల్లో, అలాగే జియాంగ్ (టిబెట్) సంబంధిత అంశాల్లో జోక్యం చేసుకోవద్దని కోరింది. తద్వారా చైనా-భారత్ సంబంధాల మెరుగుదలపై, అభివృద్ధిపై ఎలాంటి ప్రభావం పడకుండా చూసుకోవాలని సూచించింది. భారత్ మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు చైనా అభ్యంతరం తెలియచేసింది. రిజిజు వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు మావో నింగ్ పై రీతిన స్పందించారు. దలైలామా వారసుడి ఎంపిక ఆయన ఆకాంక్షలకు తగినట్లుగానే సాగుతుందని మంత్రి రిజిజు వ్యాఖ్యానించారు.

# ఇటలీలో భారీ పేలుడు.. 21 మందికి త్రీవ గాయాలు

ఇటలీ రాజధాని రోమ్‌లో భారీ పేలుడు సంభవించింది. రోమ్‌లోని ప్రెనెస్టినో ప్రాంతంలో ఉన్న ఒక గ్యాస్ స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో 21 మంది గాయపడ్డారని, అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నప్పటికీ, ప్రాణనష్టం జరగలేదని పోలీసు అధికారులు తెలిపారు. ఒక ట్రక్కు గ్యాస్ పైప్‌లైన్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి, వెంట వెంటనే రెండు భారీ పేలుళ్లు జరిగినట్టు తెలుస్తోంది. కాగా రెండో పేలుడు ప్రభావం ఎక్కువగా ఉండి గ్యాస్ స్టేషన్ తోసహ సమీప భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, 300 మీటర్ల దూరం వరకు శిథిలాలు ఎగిరి పడ్డట్టు స్థానిక మీడియా తెలిపింది. ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, రోమ్ మేయర్ రాబర్టో గ్వాల్టియరీ, పోప్ లియో ౧౪ ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి దగ్గరలోని మెట్రో స్టేషన్ మూసివేయగా, సమీప ప్రాంతాలను ముందు జాగ్రత్తగా ఖాళీ చేయించారు.

# గాజాలో మితిమీరిన ఇజ్రాయిల్ ఆకృత్యాలు..

గాజాలో ఇజ్రాయిల్ ఆకృత్యాలకు హద్దుపద్దు లేకుండా పోతుంది. పాలస్తీయన్ల హతమే లక్ష్యంగా ఇజ్రాయిల్ సేనలు భీకర దాడులు చేస్తుంది. మరో పక్క ప్రజలకు నిత్యవసర సరకులు అందకుండా అడ్డంకులు సృష్టిస్తుంది. అంతేకాకుండా పలు దిగ్గజ కంపెనీల సహకారంతో దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. తాజాగా మరో మోసపూరిత పన్నాగం వెలుగులోకి వచ్చింది.అమెరికా, ఇజ్రాయెల్‌ల మద్దతు ఉన్న దాతృత్వ సంస్థ, గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జీహెచ్‌ఎఫ్) పాలస్తీనీయులకు ఆహారం సరఫరా చేసే కేంద్రాలను ఏర్పాటుచేసింది. అయితే.. శరణార్థులు ఆహారం కోసం వస్తున్న సమయంలో ఆ కేంద్రాల వద్ద మహిళలు, వృద్ధులు, పిల్లలపై భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారని మాజీ సెక్యూరిటీ కాంట్రాక్టర్ ఓ మీడియా సంస్థకు తెలిపారు. ఎవరికీ ఎటువంటి ముప్పు కలిగించని, ఆకలితో అలమటిస్తున్న పౌరులపై కాల్పులు జరపడంతో వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్నిచోట్ల ప్రజలు ఆహారం కోసం వచ్చే మార్గంలో కాకుండా పక్కకు వెళ్తుండడంతో వారిని అదుపు చేయడానికి ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు జరిపిందని.. అయితే ఈ ఘటనల్లో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని తెలిపింది. ఈవిషయంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించింది. అయితే ఈ ఆరోపణలను గాజా మానవతా సంస్థ(జీహెచ్ఎఫ్) ఖండించింది. ఆహార పంపిణీ కేంద్రాల వద్ద పౌరులపై ఎలాంటి కాల్పులు జరగలేదని వివరణ ఇచ్చింది. సహాయ కేంద్రం వద్ద ఏర్పాటుచేసిన కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాల ప్రకారం.. అధిక ఆహారం చేజిక్కించుకోవాలన్న ఆతృతలో పలువురు పాలస్తీనియన్లు ప్రమాదకరమైన ఆయుధాలతో సిబ్బందిపై దాడికి ప్రయత్నించారని..వారిని నిలువరించడానికి ఎదురుకాల్పులు చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

# ప్రధాని మోడీకి అత్యున్నత సత్కారం



ప్రధాని మోడీకి ట్రినిడాడ్ అండ్ టోబాగో అత్యున్నత సత్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టోబాగో'ను శుక్రవారం ప్రధాని కమ్లా పెర్సాద్ బిస్సేర్ అందజేశారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో.. ట్రినిడాడ్ అండ్ టోబాగోలో భారతీయ సమూహాన్ని ధైర్యానికి ప్రతీకగా ప్రధాని నరేంద్ర మోడీ అభివర్ణించారు. వారి పూర్వీకులు ఎదుర్కొన్న కఠిన పరిస్థితులను గుర్తు చేశారు. బ్రిటిష్ పాలనలో బీహార్ నుంచి గిర్మిత్ కూలీలుగా వివిధ దేశాలకు తరలించబడ్డ భారతీయుల (గిర్మితియాలు) ప్రయాణాన్ని ఈ సందర్భంగా మోడీ గుర్తు చేసుకున్నారు. బ్రిటిష్ ఇండియా నుంచి బానిసత్వ విధానంలో విదేశాల్లోని తోటలలో కూలీగా పనిచేయించేందుకు పంపిన కార్మికులనే గిర్మితియాలు అంటారు. కౌవాలోని నేషనల్ సైక్లింగ్ వెలో డ్రోమ్‌లో భారతీయ సమూహంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోడీ కీలక కామెంట్స్ చేశారు. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని తనకు ఈ సమావేశం తెలియజేస్తోందంటూ పేర్కొన్నారు. ట్రినిడాడ్ అండ్ టోబాగోలో సుమారు 13 లక్షల జనాభా ఉంటే అందులో 45 శాతం మంది భారతీయ మూలాలున్న ఉన్నవారే అని చెప్పారు. అంతేకాదు, ట్రినిడాడ్ లోని ప్రవాసులపై ప్రశంసలు కురిపించారు. "మీ పూర్వీ కులు గంగా, యమునా తీరాలను విడిచిపెట్టినా, రామాయణాన్ని హదయంలో మోస్తూనే వచ్చారు. వారు సమస్యలను పట్టుదలతో ఎదుర్కొ న్నారు. ఈ భూమిలోకి భారతీయ నాగరికతను తీసుకొచ్చారు" అని మోడీ చెప్పారు.

# టివికె సిఎం అభ్యర్థిగా సినీ నటుడు విజయ్




తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు 2026లో జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో తమ పార్టీ(తమిళగ వెట్రి కళగం) ముఖ్యమంత్రి అభ్యర్థిగా టివికె వ్యవస్థాపకుడు, సినీ నటుడు విజయ్‌ను ఆ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం చైన్నైలో జరిగిన పార్టీ కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ%ొ% తమిళనాడు ఎన్నికల్లో అధికారంలో ఉన్న డిఎంకెతో లేక బిజెపితో ప్రత్యక్షంగా లేక అప్రత్యక్షంగా ఎలాంటి పొత్తుపెట్టుకోబోమని స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీలు తమకు సైద్ధాంతిక వైరి పార్టీలని పేర్కొన్నారు. పార్టీకి మద్దతు కూడగట్టుకునేందుకు విజయ్ సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు ఓటర్లను కలుసుకోనున్నారు. పార్టీ కీలక సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. వాటిలో శ్రీలంక నుంచి కచతీవు ద్వీపాన్ని కేంద్ర స్వాధీనం చేసుకోవాలన్నది ఒకటి. న్యూఢిల్లీలో రైతులు నిరసన ప్రదర్శన చేసినప్పుడు కేంద్రం వారి పట్ల ప్రవర్తించిన తీరును మరో తీర్మానం ఖండించింది. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆంగ్ల భాషపై చేసిన వ్యాఖ్యలు దురుద్దేశపూరితమైనవని, ఆయన వ్యాఖ్యలు తమిళనాడు అనుసరిస్తున్న ద్విభాషా విధానంపై ప్రత్యక్ష దాడి అని ఇంకో తీర్మానంలో పేర్కొన్నారు. తమిళనాడుపై హిందీ, సంస్కృత భాషల్ని రుద్దడాన్ని తమ పార్టీ ఎన్నటికీ అంగీకరించదని స్పష్టం చేశారు. బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలని మతం పేరిట విభజిస్తోందని విజయ్ అన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో ముంచెత్తిన వరదలు



ఉత్తర భారతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురవడంతో వరదలు పొటెత్తాయి. ఈ వరదల కారణంగా 63 మంది చనిపోగా పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. అన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దాదాపుగా రూ.400 కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వరదలో మృతిచెందిన వారి సంఖ్య వందకు పైగా ఉంటుందని స్థానిక మీడియా అంచనా వేస్తోంది. మండి జిల్లా నుంచి 17, కాంగ్రా(13), చంబా(06), సిమ్లా(05) ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద మందికి పైగా గాయపడినట్టు సమాచారం. భయకరంగా వరదలు పొటెత్తడంతో వందలాది ఇండ్లు ధ్వంసం కావడంతో పాటు 14 వంతెనాలు కొట్టుకొనిపోయాయి. కొన్ని ప్రాంతాలలో కొండచరియలు విరిగిపడడంతో పాటు వేల మంది ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# ట్రంప్ వద్ద ప్రధాని మోడీ తల వంచుతారు:



జులై 9న ప్రతీకార సుంకాలపై డెడ్ లైన్ ముగియనుంది. ఈక్రమంలో కేంద్రమంత్రి పియూష్ గోయాల్, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మధ్య కౌంటర్ వార్ నడుస్తోంది. నిన్న ఢిల్లీలో జరిగిన ఓ వ్యాపార సమావేశంలో మాట్లాడిన వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్.. 'భారత్ ఎప్పుడూ డెడ్‌లైన్‌ల ఆధారంగా ఒప్పందాలు కుదుర్చుకోదు. రైతులు, డెయిరీ రంగ ప్రయోజనాలు కాపాడే విధంగా, పరస్పర లాభదాయకమైన ఒప్పందం అయితేనే ముందుకు సాగుతాం' అని స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలను రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రధాని మోదీ ఆ డెడ్‌లైన్‌కు ముందు కచ్చితంగా ట్రంప్ వద్ద తల వంచుతారని ట్విటర్ వేదికగా ఎద్దేవా చేశారు. ఇప్పటికే అనేక విషయాల్లో యూఎస్ నిర్ణయాలకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గిందని, మరోమారు అదే వైఖరిని ప్రదర్శించిబోతుందని శనివారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ టారిఫ్ వివాదం మొదలైనప్పటి నుంచి రెండు దేశాల మధ్య వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా డెయిరీ, వ్యవసాయ రంగాల్లోకి భారత మార్కెట్ ప్రవేశానికి ఒత్తిడి తెస్తున్నప్పటికీ, భారత్ తన స్థానిక వ్యవసాయ, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాల కోసం టారిఫ్ తగ్గించడానికి నిరాకరిస్తోంది. ఇదే సమయంలో భారత్ కార్మికాధారిత రంగాలు టెక్స్ టైల్, ఆభరణాలు, లెదర్, కెమికల్స్ వంటివాటిలో అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశానికి అవకాశం కోరుతోంది.

# సినిమా





## ‘గుడ్ వైఫ్’ (జియో హాట్ స్టార్) సిరీస్ రివ్యూ!

### ప్రియమణి ప్రధాన పాత్రగా ‘గుడ్ వైఫ్’

### కీలకమైన పాత్రలో సంపత్ రాజ్ ,6 ఎపిసోడ్స్ గా వచ్చిన సిరీస్

### పక్కదారిపట్టిన ప్రధానమైన కథాంశం



ప్రియమణి ప్రధానమైన పాత్రగా ‘గుడ్ వైఫ్’ సిరీస్ రూపొందింది. రేవతి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, 6 ఎపిసోడ్స్ గా ‘జియో హాట్ స్టార్’లో స్ట్రీమింగ్ కి వచ్చింది. తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ .. హిందీ .. బెంగాలి .. మరాఠి భాషలలో ఈ సిరీస్ అందుబాటులోకి వచ్చింది. ఈ సిరీస్ కథేమిటనేది చూద్దాం.

కథ: గుణశీలన్ (సంపత్ రాజ్) అడిషనల్ అడ్వకేట్ జనరల్. భార్య తరుణిక (ప్రియమణి) లాయర్ గా పనిచేసి, ప్రస్తుతం ఇంటిపట్టునే ఉంటుంది. వారి పిల్లలే రితీశ్ .. రితన్య. విలాసవంతమైన జీవితాన్ని వారు గడుపుతూ ఉంటారు. అలాంటి పరిస్థితుల్లోనే గుణశీలన్ సెక్స్ స్కాండల్ లో చిక్కుకుంటాడు. అందుకు సంబంధించిన వీడియో బయటికి వచ్చి .. వైరల్ గా మారుతుంది. ఏ కేసు విషయంలో అతను అరెస్టు అవుతాడు. అంతా కలలో మాదిరిగా జరిగిపోతుంది.

గుణ చేసిన పని కారణంగా సమాజంలో తరుణిక .. ఆమె పిల్లలకు అవమానాలు ఎదురవుతూ ఉంటాయి. జైల్లో గుణ ఉండటం .. బ్యాంకు స్కౌంట్స్ ఫ్రీజ్ చేయడం వలన తరుణిక ఫ్యామిలీ ఇబ్బందుల్లో పడుతుంది. దాంతో తరుణిక జాబ్ చేయాలని నిర్ణయించుకుంటుంది. గతంలో తనకి తెలిసిన హరిదీపక్ ఫర్మ్ లో జూనియర్ లాయర్ గా చేరుతుంది. అక్కడి నుంచి నిదానంగా ఒక్కోమెట్టు ఎక్కడం మొదలుపెడుతుంది.

గుణ తప్పు చేశాడనే కోపంతో తరుణిక ఉంటుంది. అయినా అప్పడప్పుడు జైలుకి వెళ్లి అతణ్ణి కలిసి వస్తూ ఉంటుంది. జరిగిన దాంట్లో తన తప్పు లేకపోలేదనీ, అయితే కొంతమంది ప్లాన్ చేసి తనని ఇరికించారని ఆమెతో గుణ చెబుతాడు. తనని జైల్లోనే చంపాలనే ఆలోచనలో ఉన్నారని అంటాడు. ఒక లాయర్ గా తనని కాపాడటానికి ప్రయత్నం చేయమని కోరతాడు. అప్పుడు తరుణిక ఏం చేస్తుంది? ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంటుంది? నిజంగానే గుణ తప్పు చేశాడా? అనేది కథ.

విశ్లేషణ: గతంలో లాయర్ గా పనిచేసిన తరుణిక, పిల్లల బాగోగులు చూడటం కోసం ఇంటిపట్టునే ఉండిపోతుంది. అయితే భర్త జైలుకు వెళ్లడంతో, తప్పనిసరి పరిస్థితులలో ఆమె మళ్లీ నల్లకోటు వేయవలసి వస్తుంది. ఒకవైపున భర్తను .. మరో వైపున పిల్లలను .. ఇంకో వైపున పరువు ప్రతిష్ఠలను కాపాడుకునే ప్రయత్నంలో ఆమె ఎలాంటి సవాళ్లను ఎదుర్కోవలసి వస్తుందనే అంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది.

జైలుకి వెళ్లిన భర్తను కాపాడటం కోసం తరుణిక ఎలాంటి పోరాటం చేస్తుంది? ఆ ప్రయత్నంలో ఆమె ఎలాంటి ఎదురుదెబ్బలు తినాల్సి వస్తుంది? అనే ఆసక్తికరమైన అంశాలతో ఈ కథ నడుస్తుందని ప్రేక్షకులు భావిస్తారు. కానీ ఒక్కోకేసు గెలుస్తూ తరుణిక ముందుకు వెళుతోందనే విషయాన్ని చూపించడం కోసం దర్శకుడు మరికొన్ని కేసులను మధ్యలోకి తీసుకుని వచ్చాడు. అదే ఈ సిరీస్ కి మైనస్ అయింది.

తరుణిక మిగతా కేసులను పూర్తిచేసి వచ్చేటప్పటికే, కథ చివరిలోకి వచ్చేస్తాం. ఆ తరువాత అసలు అంశం దగ్గరే హడావిడి చేశారు. భర్తను విడిపించడంలో తన శాయశక్తులా ప్రయత్నం చేసిన భార్య అనిపించుకోలేకపోతుంది. భర్తకు సంబంధించిన కేసుపైనే ఉత్కంఠభరితమైన మలుపులతో ఈ కథను నడిపించి ఉంటే బాగుండేదేమో అనిపిస్తుంది.

పనితీరు: లైన్ ఆసక్తికరమైనదేగానీ, మధ్యలో అనవసరమైన సన్నివేశాలతో కాలయాపన చేశారు. స్క్రీన్ ప్లే వైపు నుంచి కూడా అద్భుతాలేమీ జరగలేదు. ప్రియమణి .. సంపత్ రాజ్ తదితరులు బాగా చేశారు. నిర్మాణ పరమైన విషయాలకు వంక బెట్టనవసరం లేదు. సిద్ధార్థ్ రామస్వామి ఫొటోగ్రఫీ బాగుంది. కిషన్ కుమార్ ఎడిటింగ్ తో పాటు, నేపథ్య సంగీతం కూడా ఫరవాలేదనిపిస్తుంది.

ముగింపు: కథ ఎత్తుకున్న తీరు బాగుంది. కానీ మధ్యలో అనవసరమైన సన్నివేశాలు ప్రధానమైన కథకు అడ్డు తగులుతాయి. ఆ సన్నివేశాల కారణంగా అసలు కథనే బలహీనపండిందని చెప్పచ్చు. అలా కాకుండా మెయిన్ లైన్ పైనే దృష్టిపెట్టి ఉంటే బాగుండేదేమో.

## ‘తానా’ వేదికపై కన్నీళ్లు పెట్టుకున్న సమంత.. మీరే నా కుటుంబం అంటూ భావోద్వేగం!

### అమెరికాలో జరిగిన తానా వేడుకల్లో పాల్గొన్న నటి సమంత

### అభిమానుల ప్రేమకు ఉద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న వైనం

### ‘ట్రాలాలా’ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించినట్టు వెల్లడి

### నిర్మాతగా తన తొలి చిత్రం ‘శుభం’ను ఆదరించారని హర్షం

### తెలుగు ప్రేక్షకులు తనకు ఓ గుర్తింపు, కుటుంబాన్ని ఇచ్చారని వ్యాఖ్య




ప్రముఖ నటి సమంత అభిమానులు చూపిస్తున్న ప్రేమకు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అమెరికాలో జరిగిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వేడుకల్లో పాల్గొన్న ఆమె, తనపై అభిమానులు కురిపిస్తున్న ఆదరణను తలచుకుని కంటతడి పెట్టుకున్నారు. తెలుగు ప్రేక్షకులు తనకు ఓ గుర్తింపునిచ్చి, కుటుంబంలా అండగా నిలిచారని చెబుతూ ఉద్వేగానికి గురయ్యారు.

ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ... “నా తొలి చిత్రం ‘ఏ మాయ చేసావె’ నుంచి నన్ను మీ సొంత మనిషిలా ఆదరించారు. మీ ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు చెప్పడానికి నాకు 15 ఏళ్లు పట్టింది” అని అన్నారు. అభిమానుల ప్రేమకు గౌరవ సూచకంగా ఆమె వేదికపై నుంచే తలవంచి నమస్కరించారు. జీవితంలో ఎలాంటి నిర్ణయం తీసుకున్నా, పొరపాట్లు చేసినా ప్రేక్షకులు తన వెన్నంటే ఉన్నారని గుర్తుచేసుకున్నారు.

ఇదే వేదికపై తన కెరీర్‌లోని మరో కీలక మైలురాయిని సమంత పంచుకున్నారు. తాను ‘ట్రాలాలా’ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించినట్టు వెల్లడించారు. నిర్మాతగా తన తొలి అడుగు అయిన ‘శుభం’ చిత్రాన్ని ఉత్తర అమెరికాలోని తెలుగువారు ఎంతగానో ఆదరించి మంచి ఫలితాన్ని అందించారని హర్షం వ్యక్తం చేశారు. “ఎక్కడికి వెళ్లినా, ఏ పరిశ్రమలో పనిచేసినా తెలుగు ప్రేక్షకులు నన్ను చూసి గర్వపడతారా? లేదా? అనే ఆలోచిస్తాను. మీరు నాకొక గుర్తింపు, కుటుంబాన్ని ఇచ్చారు. ప్రాంతాల పరంగా మనం దూరంగా ఉండొచ్చు కానీ, మీరెప్పటికీ నా మనసులోనే ఉంటారు” అని చెబుతూ సమంత తన ప్రసంగాన్ని ముగించారు.

## ‘ఉప్పు కప్పురంబు’ మూవీ రివ్యూ!

### గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా

### స్మశానం చుట్టూ తిరిగే కథ

### ఆకట్టుకునే కీర్తి సురేశ్ నటన

### కనెక్ట్ కాని ఎమోషన్స్



కీర్తి సురేశ్ – సుహాస్ ప్రధానమైన పాత్రలను పోషించిన సినిమానే ‘ఉప్పు కప్పురంబు’. ఐవి శశి దర్శకత్వం వహించిన ఈ సినిమా నిర్మాణం ఎప్పుడు మొదలైంది .. ఎప్పుడు పూర్తయింది అనేది చాలామందికి తెలియదు. 28 రోజులలోనే షూటింగును పూర్తిచేసుకున్న ఈ సినిమా, నేరుగా ‘అమెజాన్ ప్రైమ్’ ఫ్లాట్ ఫామ్ పైకి వచ్చేసింది. నిన్నటి నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ సినిమాలోని కథను ఒకసారి పరిచయం చేసుకుందాం.

కథ: ఈ కథ 1992లో జరుగుతూ ఉంటుంది. అది ‘చిట్టి జయపురం’ అనే ఊరు. ఆ గ్రామానికి సుబ్బరాజు (శుభలేఖ సుధాకర్) పెద్ద మనిషి. ఆయన కూతురే అపూర్వ (కీర్తి సురేశ్). ఒక రోజున హఠాత్తుగా సుబ్బరాజు చనిపోతాడు. గ్రామస్తులంతా కలిసి ఆయనను ఖననం చేస్తారు. ఆయన వారసురాలిగా .. ఊరు పెద్దగా అపూర్వ వ్యవహరించాలని కోరతారు. ఇష్టం లేకపోయినా అందుకు ఆమె ఒప్పుకుంటుంది.

అయితే ఆ గ్రామపెద్దగా పెత్తనం చేయాలనే కోరిక భీమయ్య (బాబూ మోహన్) మధుబాబు (శత్రు)కి బలంగా ఉంటుంది.

అందువలన అనుభవం లేని అపూర్వను కంగారుపెట్టేసి, ఆమె నుంచి ఆ కుర్చీని లాక్కోవాలని చూస్తుంటారు. ఆ గ్రామానికి సంబంధించిన స్మశానంలో చిన్నా (సుహాస్) పనిచేస్తూ ఉంటాడు. తన తల్లి కొండమ్మ ( తాళ్లూరి రామేశ్వరి)తో కలిసి అతను ఆ స్మశానం పక్కనే గుడిసె వేసుకుని జీవిస్తూ ఉంటాడు.

స్మశానానికి సంబంధించిన ప్రదేశంలో ఇంకో నలుగురికి మాత్రమే చోటు ఉందనీ, ఆ తరువాత నుంచి అక్కడ ఎవరినీ ఖననం చేయడానికి అవకాశం ఉండదని అతను అపూర్వకి చెబుతాడు. తాను ఎప్పుడు చనిపోయినా తన గ్రామంలోనే ఖననం జరగాలని భీమయ్య, తన తండ్రి చనిపోతే ఆ గ్రామంలోనే పూడ్చాలని మధుబాబు పట్టుపడతారు. తన తల్లి కొండమ్మ చివరి కోరిక కూడా అదేనని అపూర్వతో చిన్నా చెబుతాడు. అప్పుడు అపూర్వ ఏం చేస్తుంది? అది ఎలాంటి పరిణామాలకు దారితీస్తుంది? అనేది కథ.

విశ్లేషణ: ఒక చిన్న గ్రామం .. ఆ గ్రామస్తుల ఖననం కోసం ఉపయోగించే స్మశానం నిండిపోవడం. ఎప్పుడైతే అది నిండిపోయిందో, తమని తమ గ్రామంలోనే ఖననం చేయాలనే గ్రామస్తుల ఎమోషన్స్ .. దాంతో మొదలైన గొడవల చుట్టూ ఈ కథ తిరుగుతూ ఉంటుంది.

తాను ఉన్నప్పుడే కాదు .. పోయినప్పుడు కూడా గొప్పగానే ఉండాలనీ, తన సమాధి అందరికంటే పెద్దగా ఉండాలనే భీమయ్య, తన ఊరిలో తన తండ్రి ఖననం జరగకపోవడం అవమానంగా భావించే మధుబాబు .. తన ఊరిలోనే పూడ్చి వేయాలనే తల్లి చివరికోరిక తీర్చాలనే చిన్నా ఆరాటం .. ఇలా గ్రామస్తుల అమాయకత్వంతో కూడిన స్వభావాన్ని ఆవిష్కరించిన తీరు బాగుంది.

కానీ ఈ కథలో ఆత్మ లోపించిందని అనిపిస్తుంది. కృతకంగా అనిపించడమనేది స్మశానం కోసం వేసిన సెట్ దగ్గర నుంచే మొదలవుతుంది. అలాగే బాబూ మోహన్ .. శత్రు వంటి పాత్రలను సరిగ్గా ఉపయోగించుకోలేదని అనిపిస్తుంది. చివర్లోని ట్విస్ట్ బాగుంది. కానీ ఇది సినిమా .. కొంత వినోదం అవసరమే. అలా కాకుండా ఒక సంకలనంలో కొస మెరుపున్న చిన్న కథను చదువుతున్నట్టుగా అనిపిస్తుంది.

పనితీరు: దర్శకుడు ఒక చిన్న కథను ఎంచుకుని, దానిని ఒక కొస మెరుపుతో ఎండ్ చేయాలనుకోవడం బాగానే ఉంది. స్మశానంలో కూడా తమ గొప్పతనం చాటుకోవాలనే స్వభావం ఉన్నవారినీ, ఆ మట్టిలోనే కలిసిపోవాలనే ఆరాటం ఉన్నవారిని చూపించే ప్రయత్నం జరిగింది గానీ, ఆ రెండు కోణాలను బలంగా ఆవిష్కరించలేదు. ఉప్పు – కర్పూరం ఒకేలా కనిపించినా, దేని స్వభావం దానిది .. దేని గొప్పదనం దానిది అంటూ టైటిల్ వైపు నుంచి ఇచ్చిన క్లారిటీ బాగానే ఉంది.

కీర్తి సురేశ్ మరీ సన్నబడటం వలన కాస్త కళ తగ్గిందేమో అనిపిస్తుంది. 1992 కాలం నాటి గ్రామీణ కట్టూ బొట్టూ కావడం వలన లుక్ కొత్తగా అనిపిస్తుంది.

సుహాస్ .. బాబూ మోహన్ .. శుభలేఖ సుధాకర్ .. తాళ్లూరి రామేశ్వరి అంతా బాగానే చేశారు. దివాకర్ మణి ఫొటోగ్రఫీ .. రాజేశ్ మురుగేశన్ నేపథ్య సంగీతం .. కథకి తగినట్టుగానే సాగాయి.

ముగింపు: సాధారణంగా మలయాళం వైపు నుంచి ఈ తరహా కథలు వస్తుంటాయి. ఇలాంటి ఒక ప్రయత్నం మన వైపు నుంచి చేయడం నిజంగా ప్రయాగమే. అయితే కథలోని ఎమోషన్స్ కనెక్ట్ కాలేదు.

ఒక చిన్న కథను చదువుతున్న అనుభూతిని మాత్రమే ప్రేక్షకులు పొందుతారు.

## ‘ది 100’ ట్రైలర్ లాంచ్ చేసిన పవన్ కల్యాణ్

### ఈ నెల 11న విడుదల కానున్న ‘ది 100’

### ఆర్కే సాగర్ కథానాయకుడిగా రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘ది 100’




ఆర్కే సాగర్ కథానాయకుడిగా, మిషా నారంగ్ కథానాయికగా రాఘవ్ ఓంకార్ శశిధర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘ది 100’. ఈ చిత్రం జులై 11న విడుదల కానుంది. ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రమేశ్ కరుటూరి, వెంకీ పూశడపు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

ఈ సినిమా టీజర్, పాటలు విశేషమైన స్పందనను రాబట్టాయి. తాజాగా థియేట్రికల్ ట్రైలర్‌ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ విడుదల చేశారు. “జీవితంలో జరిగిపోయింది మనం మార్చలేం, కానీ జరగబోయేదాన్ని కచ్చితంగా ఆపొచ్చు..” అంటూ సాగే ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇందులో ఐపీఎస్ విక్రాంత్ పాత్రలో ఆర్కే సాగర్ కనిపించనున్నారు.

ఆయుధం చేత పట్టకూడదని తనకి తానుగా ఒక నిర్ణయం తీసుకున్నాడు ఐపీఎస్ అధికారి విక్రాంత్. అప్పటి నుంచి ఆయన ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు? తన నిర్ణయాన్ని మార్చుకుని మళ్లీ ఆయుధం చేతపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? ఆ తర్వాత ఏం జరిగిందనే విషయాలు తెలియాలంటే ‘ది 100’ చూడాల్సిందే.



# వ్యాపారం



## అప్‌డేటెడ్ ఫీచర్లతో బజాజ్ డోమినార్ బైకులు.. రైడింగ్ మోడ్స్‌తో మరింత జోష్!

భారత మార్కెట్లోకి కొత్త బజాజ్ డోమినార్ 400, 250 విడుదల

రెండు మోడళ్లలోనూ నాలుగు రైడింగ్ మోడ్స్

డోమినార్ 400లో రైడ్-బై-వైర్ టెక్నాలజీ జోడింపు

పల్సర్ 400 తరహా కొత్త కలర్ ఎల్‌సీడీ డిస్‌ప్లే

టూరింగ్ సౌకర్యం కోసం కొత్త హ్యాండిల్‌బార్, జీపీఎస్ మౌంట్

డోమినార్ 250 ప్రారంభ ధర రూ. 1.92 లక్షలు, డోమినార్ 400 ధర రూ. 2.39 లక్షలు




ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో, భారత మార్కెట్లో తన పాపులర్ టూరింగ్ బైక్‌లు డోమినార్ 400, డోమినార్ 250 మోడళ్లను సరికొత్త అప్‌డేట్స్‌తో విడుదల చేసింది. కొంతకాలంగా టీజర్లతో ఆసక్తి రేకెత్తించిన ఈ బైకులను, అధునాతన ఫీచర్లు, మెరుగైన రైడింగ్ సౌకర్యాలతో కంపెనీ లాంచ్ చేసింది. ముఖ్యంగా లాంగ్ రైడ్స్ ఇష్టపడే వారి కోసం చేసిన ఈ మార్పులు ఆకట్టుకునేలా ఉన్నాయి.

రైడింగ్ అనుభూతిని మార్చే కొత్త ఫీచర్లు

ఈ అప్‌డేట్‌లో భాగంగా బజాజ్ రెండు డోమినార్ బైక్‌లలోనూ రైడర్లకు మెరుగైన నియంత్రణ అందించేందుకు నాలుగు రైడింగ్ మోడ్స్‌ను పరిచయం చేసింది. రెయిన్, రోడ్, స్పోర్ట్, ఆఫ్-రోడ్ అనే ఈ మోడ్స్ ద్వారా రైడర్ తన అవసరానికి, ప్రయాణిస్తున్న రోడ్డుకు అనుగుణంగా థ్రాటిల్ రెస్పాన్స్, ఏబీఎస్ (యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్) పనితీరును మార్చుకోవచ్చు.

ఇక డోమినార్ 400 మోడల్‌లో 'రైడ్-బై-వైర్' టెక్నాలజీని కొత్తగా చేర్చారు. దీనివల్ల థ్రాటిల్ మరింత కచ్చితంగా పనిచేస్తుంది. అయితే, డోమినార్ 250లో మెకానికల్ థ్రాటిల్ వ్యవస్థనే కొనసాగించినా, నాలుగు విభిన్న ఏబీఎస్ మోడ్స్‌ను అందించడం గమనార్హం. ఈ మార్పులు భద్రతను, రైడింగ్ అనుభూతిని రెండింటినీ మెరుగుపరుస్తాయి.

డిస్‌ప్లే, ఎర్గోనామిక్స్‌లో కీలక మార్పులు

ఈ రెండు బైక్‌లలోనూ మరో ప్రధానమైన మార్పు డిజిటల్ డిస్‌ప్లే. ఇటీవలే విడుదలైన పల్సర్ %చీ400గ%లో ఉపయోగించిన కలర్ ఎల్‌సీడీ గ్లాస్ బాండెడ్ స్పీడోమీటర్‌ను ఇప్పుడు డోమినార్ సిరీస్‌లోనూ అమర్చారు. ఈ కొత్త డిస్‌ప్లేకు అనుగుణంగా స్విచ్‌గేర్‌ను కూడా మార్చారు.

దీంతో పాటు, సుదూర ప్రయాణాల్లో రైడర్లకు అలసట తగ్గించేందుకు హ్యాండిల్‌బార్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దినట్లు బజాజ్ తెలిపింది. అంతేకాకుండా, టూరింగ్ రైడర్ల కోసం ప్రత్యేకంగా జీపీఎస్ పరికరాలు లేదా స్మార్ట్‌ఫోన్‌లను అమర్చుకోవడానికి వీలుగా ఫ్యాక్టరీ ఫిట్టెడ్ జీపీఎస్ మౌంట్‌ను కూడా అందించారు. ఇది టూరింగ్ ప్రియులకు ఎంతగానో ఉపయోగపడే ఫీచర్.

ఇంజిన్, ధరల వివరాలు

సాంకేతికంగా ఇంజిన్ల విషయంలో బజాజ్ ఎటువంటి మార్పులు చేయలేదు. పాత మోడళ్లలో ఉన్న ఇంజిన్లనే కొనసాగించింది. డోమినార్ 400 బైక్‌లో 373 సీసీ, లిక్విడ్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఉంటుంది. ఇది 8,800 ఆర్‌పీఎం వద్ద 39 హార్స్‌పవర్ శక్తిని, 6,500 ఆర్‌పీఎం వద్ద 35 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనికి 6-స్పీడ్ గేర్‌బాక్స్ జత చేశారు.

అదేవిధంగా, డోమినార్ 250 మోడల్‌లో 248 సీసీ, లిక్విడ్-కూల్డ్, సింగిల్-సిలిండర్ ఇంజిన్ ఉంది. ఇది 8,500 ఆర్‌పీఎం వద్ద 26 హార్స్‌పవర్ శక్తిని, 6,500 ఆర్‌పీఎం వద్ద 23 ఎన్ఎం టార్క్‌ను అందిస్తుంది. ఈ ఇంజిన్‌కు కూడా 6-స్పీడ్ గేర్‌బాక్స్ అనుసంధానం చేశారు.

ధరల విషయానికొస్తే, కొత్త బజాజ్ డోమినార్ 250 ప్రారంభ ధర రూ. 1.92 లక్షలు (ఎక్స్-షోరూం) కాగా, డోమినార్ 400 ధర రూ. 2.39 లక్షలుగా (ఎక్స్-షోరూం) కంపెనీ నిర్ణయించింది.

## వారాంతంలో లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

193 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్

55 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

డాలర్‌తో పోలిస్తే 17 పైసలు బలపడిన రూపాయి




దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతం ట్రేడింగ్‌ను లాభాలతో ముగించాయి. అంతర్జాతీయంగా సానుకూల పవనాలు వీస్తున్నప్పటికీ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై వెలువడుతున్న వార్తల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దీంతో రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనైన సూచీలు, చివరికి ఫ్లాట్‌గా ముగిసి స్వల్ప లాభాలను నమోదు చేశాయి.

ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 193 పాయింట్ల లాభంతో 83,432 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ 55 పాయింట్లు పెరిగి 25,461 వద్ద ముగిసింది.

రంగాల వారీగా చూస్తే, ఆటోమొబైల్, టెలికాం, లోహ రంగ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. మరోవైపు బ్యాంకింగ్, ఫార్మా, ఐటీ, రియల్టీ, మీడియా వంటి రంగాల సూచీలు 0.4 నుంచి 1 శాతం వరకు లాభపడ్డాయి.

నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, హిందుస్థాన్ యునిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడగా.. ట్రెంట్, టాటా స్టీల్, ఐషర్ మోటార్స్, టెక్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి.ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 17 పైసలు పుంజుకుని 85.38 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా స్వల్ప లాభాలతోనే సరిపెట్టుకున్నాయి.

## పీఎన్‌బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా బాటలో మరిన్ని బ్యాంకులు... మినిమమ్ బ్యాలెన్స్ టెన్షన్ ఇక లేదు!

పొదుపు ఖాతాదారులకు పలు ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి ఊరట

మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటన

పీఎన్‌బీ, కెనరా బ్యాంకుల్లో జులై 1 నుంచి అమల్లోకి వచ్చిన నిర్ణయం

తాజాగా జాబితాలో చేరిన బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్

కొన్నేళ్లుగా ఈ సౌకర్యాన్ని అందిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




దేశంలోని కోట్లాది మంది బ్యాంకు ఖాతాదారులకు పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు భారీ ఊరట అందించాయి. పొదుపు ఖాతాల్లో కనీస సగటు నిల్వ (మినిమమ్ బ్యాలెన్స్) లేకపోతే విధించే అపరాధ రుసుమును (పెనాల్టీ) రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్‌తో పాటు తాజాగా ఇండియన్ బ్యాంక్ కూడా ఈ జాబితాలో చేరింది.

తమ బ్యాంకు పరిధిలోని అన్ని సేవింగ్స్ ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను ఎత్తివేస్తున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రకటించింది. ఈ నిర్ణయం జులై 1 నుంచే అమల్లోకి వచ్చిందని, ముఖ్యంగా మహిళలు, రైతులు, అల్పాదాయ వర్గాలకు మద్దతుగా ఈ చర్య తీసుకున్నామని బ్యాంకు ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర తెలిపారు. ఇదే బాటలో కెనరా బ్యాంక్ కూడా మే నెలలోనే నిర్ణయం తీసుకోగా, జులై 1 నుంచి ఆ నిబంధనను అమలు చేస్తోంది.

మరోవైపు బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా తమ ఖాతాదారులకు ఊరట కల్పించింది. "ఇకపై కనీస బ్యాలెన్స్‌లపై ఎలాంటి అపరాధ రుసుములు ఉండవు" అని జులై 2న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ జాబితాలో తాజాగా ఇండియన్ బ్యాంక్ చేరింది. జులై 7వ తేదీ నుంచి అన్ని రకాల పొదుపు ఖాతాలపై ఈ ఛార్జీలను మినహాయిస్తున్నట్లు స్పష్టం చేసింది.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఇప్పటికే ఈ సౌకర్యాన్ని తన ఖాతాదారులకు అందిస్తోంది. 2020లోనే ఎస్‌బీఐ తమ పొదుపు ఖాతాలపై మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు ఇతర ప్రభుత్వ బ్యాంకులు కూడా అదే మార్గాన్ని అనుసరించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## భారత్‌లో ఐఫోన్ తయారీకి చైనా బ్రేక్ వెనక్కి వెళ్లిన వందలాది మంది ఇంజినీర్లు

భారత్‌లోని ఐఫోన్ ప్లాంట్ల నుంచి చైనా ఉద్యోగులను వెనక్కి పంపుతున్న ఫాక్స్‌కాన్

గత రెండు నెలలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియ

ఇప్పటికే 300 మందికి పైగా చైనా సిబ్బంది స్వదేశానికి వెళ్లినట్లు సమాచారం

తయారీ రంగంలో టెక్నాలజీ, నిపుణుల తరలింపును అడ్డుకునే చైనా వ్యూహంలో భాగమేనని కథనాలు

స్థానిక కార్మికుల శిక్షణ, ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపే అవకాశం




భారత్‌లో తయారీ రంగాన్ని భారీగా విస్తరించాలని ప్రణాళికలు రచిస్తున్న టెక్ దిగ్గజం యాపిల్‌కు అనూహ్య పరిణామం ఎదురైంది. యాపిల్ కోసం ఐఫోన్లను తయారుచేసే అతిపెద్ద భాగస్వామ్య సంస్థ ఫాక్స్‌కాన్, భారత్‌లోని తన ప్లాంట్ల నుంచి చైనాకు చెందిన ఉద్యోగులను వెనక్కి పంపించే ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ పరిణామం భారత్‌లో ఐఫోన్ తయారీ భవిష్యత్తుపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ ఐఫోన్ ప్లాంట్లలో పనిచేస్తున్న చైనా ఉద్యోగులను తిరిగి తమ దేశానికి వెళ్ళిపోవాలని యాజమాన్యం ఆదేశించింది. గత రెండు నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పటికే దాదాపు 300 మంది చైనా నిపుణులు భారత్‌ను విడిచి వెళ్లారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కేవలం సహాయక సిబ్బందిలో కొందరు మాత్రమే ఇక్కడ మిగిలి ఉన్నట్లు సమాచారం.

అయితే, ఈ నిర్ణయం వెనుక కచ్చితమైన కారణం ఏమిటనేది ఫాక్స్‌కాన్ అధికారికంగా వెల్లడించలేదు. కానీ, తమ దేశంలోని కంపెనీలు టెక్నాలజీ, నైపుణ్యం కలిగిన కార్మికులను భారత్, వియత్నాం వంటి దేశాలకు తరలించడాన్ని నిరుత్సాహపరిచేందుకు చైనా ప్రభుత్వం ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా-చైనా మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తయారీ కంపెనీలు చైనా నుంచి బయటకు తరలిపోకుండా అడ్డుకునే వ్యూహంలో ఇది భాగం కావచ్చని కథనాలు వస్తున్నాయి.

ప్రస్తుతం యాపిల్ ఏటా తయారుచేసే ఐఫోన్లలో సుమారు 15 శాతం (40 మిలియన్ యూనిట్లు) భారత్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. త్వరలో విడుదల కానున్న ఐఫోన్ 17 ఉత్పత్తిని భారత్‌లో భారీగా పెంచాలని యాపిల్ భావిస్తోంది. ఇలాంటి కీలక సమయంలో చైనా నిపుణులు వెనుదిరగడం ఉత్పత్తి సామర్థ్యంపై ప్రభావం చూపవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

చైనా సిబ్బందిని వెనక్కి పిలవడం వల్ల స్థానిక కార్మికులకు శిక్షణ ఇవ్వడం, తయారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనా నుంచి బదిలీ చేసే ప్రక్రియ నెమ్మదించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. "ఈ నిర్ణయం వల్ల భారత్‌లో ఉత్పత్తి నాణ్యతపై ప్రభావం పడకపోవచ్చు, కానీ అసెంబ్లీ లైన్‌లో సామర్థ్యం కచ్చితంగా తగ్గుతుంది" అని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఒకరు చెప్పినట్లు నివేదిక పేర్కొంది.




# ఆరోగ్యం



# నల్ల ఉప్పు కేవలం రుచికే కాదు.. ఆరోగ్యానికి అండ




**తెల్ల ఉప్పుకు బదులుగా నల్ల ఉప్పుతో ఆరోగ్యానికి ఎంతో మేలు**

**అధిక రక్తపోటు, జీర్ణ సమస్యలకు చక్కటి పరిష్కారం**

**సాధారణ ఉప్పుతో పోలిస్తే సోడియం తక్కువ, మినరల్స్ ఎక్కువ**

**కండరాల నొప్పులు, మలబద్ధకం నుంచి వేగంగా ఉపశమనం**

**చర్మం, జుట్టు సంరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తున్న నల్ల ఉప్పు**

మనం రోజూ వాడే వంట ఉప్పును కాస్త మారిస్తే చాలు, ఎన్నో ఆరోగ్య సమస్యలకు సులభంగా దూరంగా ఉండవచ్చని మీకు తెలుసా? సాధారణ తెల్ల ఉప్పుకు బదులుగా నల్ల ఉప్పు వాడటం వల్ల అనేక అద్భుత ప్రయోజనాలున్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కేవలం రుచిలోనే కాదు, ఆరోగ్య ప్రయోజనాల్లోనూ ఇది ముందుంటుంది.

హైబీపీ, అజీర్తి, మలబద్ధకం, గుండెల్లో మంటను తగ్గించడంలో దివ్యౌషధం

అధిక రక్తపోటు (హైబీపీ) ఉన్నవారికి వైద్యులు ఉప్పు తగ్గించమని సలహా ఇస్తుంటారు. అయితే, తెల్ల ఉప్పుతో పోలిస్తే నల్ల ఉప్పులో సోడియం శాతం తక్కువగా ఉంటుంది. అందుకే బీపీతో బాధపడేవారికి ఇది ఒక సురక్షితమైన ప్రత్యామ్నాయం. అలాగే జీర్ణవ్యవస్థకు నల్ల ఉప్పు చేసే మేలు అంతా ఇంతా కాదు. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, గుండెల్లో మంట వంటి సమస్యలను తగ్గించడంలో ఇది దివ్యౌషధంలా పనిచేస్తుంది. మలబద్ధకంతో ఇబ్బందిపడే వారికి కూడా ఇది చక్కటి ఉపశమనాన్ని ఇస్తుంది.

విలువైన ఖనిజాలకు నిలయం

నల్ల ఉప్పు కేవలం తక్కువ సోడియం ఉన్నదే కాదు, ఐరన్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి విలువైన ఖనిజాలకు నిలయం. ఇందులో సమృద్ధిగా ఉండే పొటాషియం కండరాల పనితీరును మెరుగుపరిచి, తరచూ వచ్చే కండరాల నొప్పులు, రాత్రిపూట పిక్కలు పట్టేయడం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. ఐరన్ ఎక్కువగా ఉండటం వల్లే ఇది నలుపు రంగులో ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలోనూ సహాయపడుతుంది.

చర్మం, జుట్టు సంరక్షణలోనూ కీలక పాత్ర

ఈ ప్రయోజనాలు కేవలం అంతర్గత ఆరోగ్యానికే పరిమితం కాదు. చర్మం, జుట్టు సంరక్షణలోనూ నల్ల ఉప్పు కీలక పాత్ర పోషిస్తుంది. దీనిలోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మంపై దద్దుర్లు, దురదలను తగ్గిస్తాయి. అలాగే జుట్టు రాలడం, చుండ్రు సమస్యలకు కూడా ఇది సహకరిస్తుంది. అందుకే మీ వంటగదిలో ఈ చిన్న మార్పు చేసుకుని, తెల్ల ఉప్పు స్థానంలో నల్ల ఉప్పును చేర్చడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం వైపు ఒక ముందడుగు వేయవచ్చు.

## మలబద్ధకం వదిలించే 5 వెజిటబుల్స్ ఇవే!

**మలబద్ధకం సమస్యకు సహజ పరిష్కారం చూపే ఐదు కూరగాయలు**

**ఆహారంలో ఫైబర్ లోపమే జీర్ణ సమస్యలకు ప్రధాన కారణం**

**పాలకూర, క్యారెట్లలోని ఫైబర్ జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది**

**బ్రోకోలీ, చిలగడదుంపలు మలాన్ని మృదువుగా మార్చి సమస్యను తగ్గిస్తాయి**

**క్యాబేజీలోని పీచుపదార్థం, నీటిశాతం ప్రేగుల కదలికను మెరుగుపరుస్తాయి**

**ఈ కూరగాయలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యం సొంతం**




ఆధునిక జీవనశైలిలో చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మలబద్ధకం ఒకటి. ప్రతిరోజూ ఉదయం సాఫీగా విరేచనం కాకపోవడం రోజంతా చికాకుగా, అసౌకర్యంగా అనిపించేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, తలనొప్పి, వికారం వంటి అనేక ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ప్రధాన కారణం సరైన పోషకాహారం, ముఖ్యంగా ఫైబర్ (పీచుపదార్థం) తీసుకోకపోవడమేనని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ సమస్యకు మన వంటగదిలోనే సులభమైన పరిష్కారం ఉంది. ఫైబర్ అధికంగా ఉండే కొన్ని రకాల కూరగాయలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాంటి ఐదు ముఖ్యమైన కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. పాలకూర

పాలకూరలో ఆరోగ్య ప్రయోజనాలు అపారం. ఇందులో కరగని ఫైబర్ (%Insoluble Fiber%) అధికంగా ఉంటుంది. ఇది మలానికి బరువును జోడించి, ప్రేగుల ద్వారా వేగంగా కదిలేలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పాలకూరలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, విరేచనాన్ని సులభతరం చేస్తుంది. పాలకూరను పచ్చిగా సలాడ్లలో, వండిన కూరగా లేదా స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు.

2. క్యారెట్

సంవత్సరం పొడవునా లభించే క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలానికి బల్క్‌ను చేరిస్తే, కరిగే ఫైబర్ నీటిని పీల్చుకుని మలాన్ని మృదువుగా చేస్తుంది. దీంతో విరేచనం సులభంగా అవుతుంది. క్యారెట్లలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిని పచ్చిగా లేదా సూప్‌లు, సలాడ్లలో చేర్చుకోవచ్చు.

3. బ్రొకోలీ

బ్రొకోలీని ఒక 'సూపర్‌ఫుడ్'గా పరిగణిస్తారు. ఇందులో పోషకాలతో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇందులో ఉండే కరగని ఫైబర్ శరీరంలోని వ్యర్థాలను వేగంగా బయటకు పంపడంలో సహాయపడుతుంది. బ్రొకోలీ తినడం వల్ల ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణక్రియకు చాలా అవసరం. బ్రొకోలీని ఆవిరిపై ఉడికించి లేదా వేయించి భోజనంలో చేర్చుకోవచ్చు.

4. చిలగడదుంప

రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చిలగడదుంపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో కరిగే, కరగని ఫైబర్ రెండూ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మలాన్ని మృదువుగా చేసి, సాఫీగా బయటకు వెళ్లేలా చేస్తాయి. చిలగడదుంపలలో నీటిశాతం కూడా అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ హైడ్రేట్‌గా ఉంటుంది. విటమిన్లు ఎ, సి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని ఉడికించి, కాల్చి లేదా కూరగా వండుకుని తినవచ్చు.

5. క్యాబేజీ

క్యాబేజీలో ఫైబర్, నీటిశాతం రెండూ ఎక్కువగా ఉంటాయి. ఈ రెండింటి కలయిక ప్రేగుల కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఫైబర్ మలానికి బరువు చేరిస్తే, నీటిశాతం మలాన్ని మృదువుగా ఉంచుతుంది. క్యాబేజీలోని యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి కూడా సహాయపడతాయి. క్యాబేజీని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ద్వారా ఫైబర్ లోపాన్ని అధిగమించవచ్చు.

## బుర్ర షార్ప్ గా పనిచేయాలంటే ఈ ఆరు ఉండాల్సిందే!

**మెదడు ఆరోగ్యాన్ని పెంచడంలో పోషకాహారం కీలక పాత్ర**


**జ్ఞాపకశక్తి, ఏకాగ్రతకు ఎంతో మేలు చేసే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు**

**నరాల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచే విటమిన్లు బి-12, డి**

**ఆక్సీకరణ ఒత్తిడి నుంచి మెదడును కాపాడే విటమిన్ ఈ**

**ఆకుకూరలు, నట్స్‌తో మెదడుకు మేలు చేసే మెగ్నీషియం**

**పండ్లు, గ్రీన్ టీతో లభించే క్వెర్సెటిన్ ప్రయోజనాలు**




శారీరకంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యం. ముఖ్యంగా, మన మెదడు పనితీరు చురుగ్గా, ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర, వ్యాయామంతో పాటు మనం తీసుకునే ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పోషకాలు మెదడు పనితీరును మెరుగుపరచడమే కాకుండా, వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు వంటి సమస్యల నుంచి కూడా కాపాడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆరోగ్యాన్ని పెంచే అటువంటి 6 ముఖ్యమైన పోషకాలు, అవి లభించే సహజ వనరుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు: ఇవి మెదడు కణాల నిర్మాణానికి, వాటి పనితీరుకు చాలా అవసరం. ఒమేగా-3 జ్ఞాపకశక్తిని, నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుంది. సాల్మన్, సార్డైన్ వంటి చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్‌లో ఇది సమృద్ధిగా లభిస్తుంది.

2. విటమిన్ %బీ%12: నరాల కణజాలాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, ఎర్ర రక్త కణాల ఉత్పత్తిలో విటమిన్ బి-12 కీలక పాత్ర పోషిస్తుంది. గుడ్లు, పాలు, పెరుగు, జున్ను, మాంసం వంటి వాటిలో ఇది పుష్కలంగా ఉంటుంది.

3. విటమిన్ %ణ%: 'సన్‌షైన్ విటమిన్'గా పిలువబడే విటమిన్ డి ఎముకలకే కాకుండా మెదడుకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది మెదడులో వాపును తగ్గించి పనితీరును మెరుగుపరుస్తుంది. సూర్యరశ్మి ద్వారా శరీరం దీన్ని సహజంగా తయారు చేసుకుంటుంది. ట్యూనా చేపలు, గుడ్డు సొన, పుట్టగొడుగుల ద్వారా కూడా పొందవచ్చు.

4. మెగ్నీషియం: ఈ ఖనిజం మెదడు సంకేతాలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తికి, కొత్త విషయాలు నేర్చుకోవడానికి అవసరమైన కణాలను ఉత్తేజపరుస్తుంది. ఆకుకూరలు, బాదం, గుమ్మడి గింజలు, డార్క్ చాక్లెట్‌లో మెగ్నీషియం అధికంగా ఉంటుంది.

5. విటమిన్ %జు%: ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఫ్రీ రాడికల్స్ వల్ల మెదడు కణాలకు కలిగే నష్టాన్ని (ఆక్సీకరణ ఒత్తిడి) నివారిస్తుంది. బాదం, పొద్దుతిరుగుడు విత్తనాలు, అవకాడో, బ్రొకోలీ వంటి వాటిలో విటమిన్ %జు% లభిస్తుంది.

6. క్వెర్సెటిన్: ఇది యాపిల్స్, బెర్రీ పండ్లు, ఉల్లిపాయలు, గ్రీన్ టీలలో లభించే ఒక ఫ్లేవనాయిడ్. ఇది మెదడు కణాలకు శక్తిని అందించడంలో సహాయపడి, అల్జీమర్స్ వంటి వ్యాధుల ముప్పును తగ్గించగలదని అధ్యయనాలు సూచిస్తున్నాయి.



# క్రీడలు



## 148 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలిసారి..

## శుభ్‌మన్ గిల్ అరుదైన ప్రపంచ రికార్డు

**టెస్ట్ క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ చారిత్రక ఘనత**

**ఒకే టెస్టులో డబుల్ సెంచరీ, 1500 స్కోరు చేసిన తొలి ఆటగాడిగా రికార్డు**

**తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు బాదిన గిల్**

**ఇంగ్లండ్ ముందు 608 పరుగుల భారీ లక్ష్యం**




టెస్ట్ క్రికెట్ 148 ఏళ్ల చరిత్రలో ఏ బ్యాటర్‌కూ సాధ్యంకాని అరుదైన ఘనతను భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సాధించాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో గిల్ అద్భుత ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఒకే టెస్టు మ్యాచ్‌లో డబుల్ సెంచరీ, 150కి పైగా పరుగులు చేసిన ప్రపంచంలోనే తొలి ఆటగాడిగా నిలిచాడు.

ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగుల భారీ స్కోరు చేసిన గిల్, రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే జోరు కొనసాగించి 161 పరుగులు సాధించాడు. దీంతో ఒకే టెస్టులో ఏకంగా 430 పరుగులు చేసి, ఈ ఘనత సాధించిన ఐదో బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు.

కాగా, భారత జట్టు 427/6 స్కోరు వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఫలితంగా ఇంగ్లండ్ ముందు 608 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు వెస్టిండీస్ జట్టు 2003లో ఆస్ట్రేలియాపై 418 పరుగులు ఛేదించడమే అత్యధికం. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ ఈ లక్ష్యాన్ని అందుకోవడం అసాధ్యమనే చెప్పాలి.

భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే భారత బౌలర్లు గట్టి షాకిచ్చారు. మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ తమ పదునైన బంతులతో ఇంగ్లీష్ టాపార్డర్‌ను కుప్పకూల్చారు. జాక్ క్రాలీ (0), బెన్ డకెట్ (25), జో రూట్ (6) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 3 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి పీకల్లోతు కష్టాల్లో పడింది. విజయానికి ఆ జట్టు ఇంకా 536 పరుగులు చేయాల్సి ఉండగా, భారత్ గెలుపునకు మరో 7 వికెట్లు అవసరం.

## రికార్డులు బద్దలు కొడుతున్న గిల్...

## 'స్టార్ బాయ్' అంటూ కోహ్లీ ప్రశంసలు!

ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో శుభ్‌మన్ గిల్ మరో సెంచరీ

కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ రికార్డులను బద్దలుకొట్టిన గిల్

చరిత్రను తిరగరాస్తున్నావంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ ప్రశంస

ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 585 పరుగులు చేసిన గిల్

కెప్టెన్‌గా తొలి సిరీస్‌లోనే రికార్డుల హోరు




భారత టెస్ట్ జట్టు నూతన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. తన రికార్డులను తానే బద్దలు కొడుతున్న ఈ యువ కెరటంపై మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ప్రశంసల వర్షం కురిపించారు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో గిల్ (161) అద్వితీయమైన శతకంతో కదం తొక్కాడు. ఈ అద్భుత ప్రదర్శనపై కోహ్లీ స్పందిస్తూ గిల్‌ను 'స్టార్ బాయ్' అని అభివర్ణించాడు.

గిల్ అద్భుత బ్యాటింగ్‌పై విరాట్ కోహ్లీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో స్పందించాడు. "అద్భుతంగా ఆడావు స్టార్ బాయ్. చరిత్రను తిరగరాస్తున్నావు. ఇకపై నీకు అంతా మంచే జరగాలి. నువ్వు దీనికి పూర్తిగా అర్హుడివి" అని పోస్ట్ చేశాడు. కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయినప్పటికీ, తన వారసుడి ప్రదర్శనను అభినందించడం క్రీడా వర్గాల్లో ఆసక్తిని రేపింది.

ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో గిల్ 269 పరుగులు చేసి ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా కోహ్లీ రికార్డును బద్దలు కొట్టాడు. తాజాగా రెండో ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేయడం ద్వారా కెప్టెన్‌గా అరంగేట్రం చేసిన సిరీస్‌లోనే అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా కోహ్లీ పేరిట ఉన్న మరో రికార్డును కూడా గిల్ అధిగమించాడు.

ఈ సిరీస్‌లో రెండు టెస్టుల్లోనే గిల్ మొత్తం 585 పరుగులు సాధించి, అత్యధిక పరుగుల వీరుడిగా అగ్రస్థానంలో నిలిచాడు. సిరీస్ ప్రారంభానికి ముందు కోహ్లీ లండన్‌లోని తన నివాసంలో గిల్, రిషబ్ పంత్ వంటి యువ ఆటగాళ్లకు విందు ఇవ్వడం గమనార్హం. గతంలో ఐపీఎల్ 2023లో గిల్ సెంచరీ చేసినప్పుడు కూడా 'తర్వాతి తరానికి నాయకత్వం వహించు' అంటూ కోహ్లీ అభినందించిన విషయం తెలిసిందే.

## బంగ్లాదేశ్‌లో టీమిండియా పర్యటన వాయిదా!

బంగ్లాదేశ్ భారత్ మధ్య జరగాల్సిన వన్డే సిరీస్ 2026 సెప్టెంబర్‌కు వాయిదా

సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన బీసీసీఐ




అనుకున్నట్లే బంగ్లాదేశ్ - భారత్ మధ్య జరగాల్సిన వన్డే సిరీస్ 2026 సెప్టెంబర్‌కు వాయిదా పడింది. ఈ విషయాన్ని బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. వాస్తవానికి ఈ ఏడాది బంగ్లాదేశ్ పర్యటనలో భారత జట్టు మూడు వన్డేలు, మూడు టీ20 సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఈ సిరీస్ కొత్త తేదీలను ప్రకటించకపోయినా క్రికెట్ అభిమానులు ఎదురుచూసిన బంగ్లాదేశ్ పర్యటన మాత్రం వాయిదా పడింది.

బీసీసీఐ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఈ సిరీస్‌ను సెప్టెంబర్ 2026 వరకు వాయిదా వేయడానికి పరస్పరం అంగీకరించాయి. రెండు జట్ల షెడ్యూల్ సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని రెండు బోర్డుల మధ్య చర్చల ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సిరీస్ షెడ్యూల్‌ను తగిన సమయంలో ప్రకటిస్తామని బోర్డు తెలిపింది.

అయితే, రాజకీయ అనిశ్చితి కారణంగా బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ కారణంగానే ఆగస్టులో జరగాల్సిన వన్డే, టీ20 సిరీస్‌కు బంగ్లాదేశ్‌కు భారత జట్టును పంపేందుకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం జట్టును పంపేందుకు అనుమతి ఇవ్వలేదని సమాచారం.

బంగ్లాదేశ్‌లో అలజడి వాతావరణం నెలకొన్న నేపథ్యంలో సిరీస్ వాయిదా వేసేందుకు బీసీసీఐ మొగ్గు చూపినట్లు వార్తలు వినబడుతున్నాయి. అయితే వాయిదాకు గల కారణాలను మాత్రం బీసీసీఐ వెల్లడించలేదు. ప్రస్తుతానికి సిరీస్‌ను రద్దు చేయకుండా ఏడాది వాయిదా వేసేందుకు బీసీసీఐ, బీసీబీ అంగీకరించాయి.

## బెంగళూరులో నీరజ్ చోప్రా గోల్డెన్ ధమాకా..

## సొంత టోర్నీలో అద్భుత ప్రదర్శన

నీరజ్ చోప్రా క్లాసిక్ 2025లో విజేతగా నిలిచిన నీరజ్

86.18 మీటర్ల త్రోతో స్వర్ణ పతకం కైవసం

బెంగళూరులో తొలిసారిగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఈవెంట్

కెన్యా అథ్లెట్‌కు రజతం, శ్రీలంక క్రీడాకారుడికి కాంస్యం

ఏళ్ల తర్వాత భారత గడ్డపై పోటీపడిన స్టార్ అథ్లెట్

ప్రపంచ స్థాయి ఛాంపియన్లను వెనక్కి నెట్టిన నీరజ్




భారత స్టార్ జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా స్వదేశీ గడ్డపై అద్భుతం చేశాడు. తన పేరుతోనే బెంగళూరులో తొలిసారిగా నిర్వహించిన 'నీరజ్ చోప్రా క్లాసిక్ 2025' పోటీలో స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఏళ్ల తర్వాత భారత గడ్డపై పోటీ పడుతున్న నీరజ్‌ను చూసేందుకు శ్రీ కంఠీరవ స్టేడియానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారి కేరింతల మధ్య నీరజ్ అద్వితీయ ప్రదర్శన కనబరిచాడు.

శనివారం జరిగిన ఈ ఫైనల్ పోరులో నీరజ్ తన మూడో ప్రయత్నంలో జావెలిన్‌ను 86.18 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. అంతకుముందు తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసినప్పటికీ, ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా తనదైన శైలిలో పుంజుకున్నాడు. అనంతరం 84.07 మీటర్లు, 82.22 మీటర్ల త్రోలతో నిలకడను ప్రదర్శించాడు. ప్రపంచ స్థాయి అథ్లెట్లు పోటీపడిన ఈ ఈవెంట్‌లో కెన్యాకు చెందిన జూలియస్ యెగో 84.51 మీటర్లతో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. శ్రీలంక అథ్లెట్ రుమేష్ పతిరగే 84.34 మీటర్ల త్రోతో కాంస్య పతకాన్ని దక్కించుకున్నాడు. భారత్‌కే చెందిన మరో అథ్లెట్ సచిన్ యాదవ్ 82.23 మీటర్లతో నాలుగో స్థానంలో నిలిచాడు.

బెంగళూరులో వరల్డ్ అథ్లెటిక్స్ గోల్డ్-స్థాయి జావెలిన్ ఈవెంట్ జరగడం ఇదే మొదటిసారి. ఈ పోటీలో స్టార్ అథ్లెట్‌గానే కాకుండా నిర్వాహకుడిగానూ నీరజ్ చోప్రా వ్యవహరించడం విశేషం. ఈ విజయంతో అతను తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకోవడమే కాకుండా, భారత యువ అథ్లెట్లకు స్ఫూర్తిగా నిలిచాడు.

## స్టంప్ మైక్‌లో దొరికిపోయారు.. గిల్‌తో ఇంగ్లండ్

## ఆటగాడి ఫన్నీ సంభాషణ వైరల్!

ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తుండటంతో, అతడిని నిలువరించలేక ఇంగ్లండ్ ఆటగాళ్లు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. నాలుగో రోజు ఆటలో భాగంగా గిల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్న సమయంలో ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ అతడితో జరిపిన సరదా సంభాషణ స్టంప్ మైక్‌లో రికార్డైంది. ఈ సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

భారత్ ఆధిక్యం 450 పరుగులకు చేరువవుతున్న తరుణంలో "కెప్టెన్, 450 పరుగుల వద్ద డిక్లేర్ చేసేయండి. రేపు మధ్యాహ్నం వర్షం పడుతుంది" అని బ్రూక్ అనడం వినిపించింది. దీనికి గిల్ నవ్వుతూ, "అది మా దురదృష్టం" అని బదులిచ్చాడు. అంతటితో ఆగకుండా బ్రూక్, "అయితే మ్యాచ్‌ను డ్రాగా ముగించుకోండి" అని మరో సలహా ఇచ్చాడు. ఈ సరదా వాగ్వాదం మైదానంలో నవ్వులు పూయించింది.

ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేసిన గిల్, రెండో ఇన్నింగ్స్‌లోనూ కేవలం 162 బంతుల్లో 161 పరుగులు సాధించి భారత జట్టుకు భారీ స్కోరు అందించాడు. చివరి సెషన్‌లో భారత్ 427/6 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, ఇంగ్లండ్‌కు 608 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది.

భారీ లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 16 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసింది. క్రీజులో హ్యారీ బ్రూక్ (15), ఓల్లీ పోప్ (24) ఉన్నారు.

## ఈ.వి.ఎం.ల భద్రత దిశగా పటిష్టమైన బందోబస్తు చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 05** :జిల్లాలోని నస్పూర్ లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ.వి.ఎం.గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యల ను ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని,సి.సి.కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

## డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు




**ప్రజాబలం జగిత్యాల జిల్లా ప్రతినిధి జూలై 06 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని ముత్తునూరు గ్రామంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు సుపరిపాలన అందించిన సందర్భంగా 11 మొక్కలు వెంకటేశ్వర స్వామి దేవస్థానం నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గోపతి జనార్ధన్, బిజెపి మండల నాయకులు మునిమడుగుల భూమేష్,చల్లా శ్రీనివాస్,దుంపటి కిరణ్,రపాకా నిఖిల్, ధనిశెట్టి సత్తన్న,సంఘ సత్తన్న,నేరెళ్ల తిరుపతి,సంఘ రాకేష్,జుర్రు రాజు,కరిడి చక్రపాణి,ఆడెపు శ్రీధర్,బుద్ధి ప్రసాద్,కారబర్ తిరుపతి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘనంగా పీర్ల పండగ



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జులై 06 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/మొహర్రం సందర్భంగా పట్టణంలో పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు,తెలంగాణకు ప్రతీకగా నిలిచే పీర్ల పండగ కులమతాలకు అతీతంగా ప్రత్యేక భక్తి శ్రద్ధలతో పూజిస్తారు, పట్టణంలోని సుభాష్ రోడ్డు, పిట్టలకేరి,ఆత్మకూరు బేస్ లలో గల పీర్లను పట్టణ పురవీధులలో ఊరేగించారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కారిడార్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి పాల్గొనారు, అనంతరం వారు మాట్లాడుతూ పీర్ల పండగ అంటేనే కులమతాలు అతీతంగా తెలంగాణ పండగ అని అన్నారు, ఈ కార్యక్రమంలో సదాశివపేట ఇన్స్పెక్టర్ డి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యకులు మునిపల్లి సత్యనారాయణ, చిరు,అఫిజ్,వసీం,లతీఫ్, సాబేర్,ముస్లిం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు,

## ఊరుగొండ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరన్నకు ఘనంగా బోనాలు




**దామెర మండల ప్రతినిధి జూన్ 6 (ప్రజాబలం ):** ఊరుగొండ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బీరన్నకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం తొలి ఏకాదశి ఆదివారం రోజున యాదవ సంఘం సభ్యులు బోనాలు సమర్పించారు, యాదవ కులస్తులకు ఆరాధ్య, ప్రీతికరమైన దేవుడు బీరప్పకు నైవేద్యాలతో, డోలు సప్పులతో పూజలు నిర్వహించి ప్రజలు ఆయురారోగ్యాలు కలిగి, పాడి పంటలు బాగా పండాలని, ఆవులు,గేదెలు, గొర్రెలు మేకలు బాగుండాలని అష్ట సంపదలు కలుగాలని యాదవ కులస్తులు బీరప్పను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు మరియు యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వరద బీభత్సం.. 24 మంది మృతి

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రాన్ని భారీ వరదలు ముంచెత్తాయి. గత కొద్ది రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ జల ప్రళయంలో ఓ క్రిస్టియన్ సమ్మర్ క్యాంపు నుంచి 20 మందికి పైగా బాలికలు గల్లంతవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు మొత్తం 24 మంది మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు.వివరాల్లోకి వెళితే.. టెక్సాస్‌లోని హంట్ ప్రాంతంలో ప్రవహించే గ్వాడాలుపే నది కుండపోత వర్షాలకు ఉగ్రరూపం దాల్చింది. నది ఉప్పొంగడంతో దాని తీరంలో ఏర్పాటు చేసిన ఓ ప్రముఖ క్రిస్టియన్ క్యాంపును వరద నీరు పూర్తిగా ముంచెత్తింది. వేసవి శిక్షణా శిబిరం కోసం అక్కడికి వచ్చిన 23 నుంచి 25 మంది బాలికలు వరద ప్రవాహంలో గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. దీంతో తమ పిల్లల ఆచూకీ తెలియక తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చిన్నారుల ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ కన్నీరుమున్నీరవుతున్నారు. మరోవైపు అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. వరదల్లో చిక్కుకున్న సుమారు 200 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గల్లంతైన బాలికల కోసం హెలికాప్టర్లు, పడవల సాయంతో ముమ్మరంగా గాలిస్తున్నారు. నది ఉద్ధృతి, ప్రతికూల వాతావరణం సహాయక చర్యలకు ఆటంకంగా మారినట్లు తెలుస్తోంది. భారీ వరదల కారణంగా అనేక నివాసాలు నీట మునిగి, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### వసతి గృహాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 06 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : అల్లాదుర్గం మండల కేంద్రంలోని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను, ప్రత్యేక అధికారి కరుణాకర్, ఆకస్మిక తనిఖీ చేశారు, పాఠశాల పరిసరాలను మరుగుదొడ్లను,వంటగదిని, ప్రత్యేకంగా పరిశీలించారు, వంటగదిలో కూరగాయలను, సామగ్రిని భద్రపరిచే గదిని తనిఖీ చేశారు, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని బాధ్యులకు సూచించారు, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుంటూ, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ లింగప్ప, కార్యదర్శి ప్రభాకర్, పాల్గొన్నారు....

## భూ తగాధాల హత్య కేసులో నలుగురి అరెస్టు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జులై 06 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా : ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండల పరిధిలోగల పల్వట్ల గ్రామానికి చెందిన మంగలి సాయిలు, హత్య కేసును పోలీసులు చేదించారు, గత నెల 18న అదృశ్యమైన మంగళి సాయిలు, అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడని, ఆస్తి తగాదాలతో సొంత తమ్ముడు, ఇద్దరు బావలు, అల్లుడు కలిసి, సాయిలు,ను దారుణంగా కొట్టి చంపి నిర్మానుష ప్రాంతమైన తలెల్మా గట్టు పై గొయ్యి తీసి పాతిపెట్టారు, తన భర్త కనిపించడం లేదంటూ మృతుడి భార్య గత నెల, 25,న ఫిర్యాదు చేయడంతో, మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు, దర్యాప్తు చేశారు, నిందితులు గ్రామంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడంతో, అనుమానం వచ్చిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా, సొంత తమ్ముడు మల్లేశం, బావలు లింగయ్య, సురేష్, అల్లుడు మహేష్‌ను అదుపులోకి తీసుకొని, పాతి పెట్టిన మృతదేహాన్ని వెలికి తీశారు, సాయిలు మృతదేహాన్ని పంచనామా పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు, నిందితులైన మల్లేశం,లింగయ్య,సురేష్, మహేష్, లను మీడియా ముందు ప్రవేశపెట్టి, హత్యకు ఆస్తి తగాదాలే ప్రధాన కారణమని వెల్లడించిన, జోగిపేట సిఐ అనిల్ కుమార్, నిందితులు నలుగురుని రిమాండ్ కు తరలించారు, వట్టిపల్లి ఎస్సై లవ కుమార్, భాస్కర్ కిరణ్ పాల్గొన్నారు...

## తొలి ఏకాదశి సందర్భంగా వేములవాడ పట్టణ బ్రాహ్మణుల ఆట,పాటలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** పూర్వకాలం నుండి తొలి ఏకాదశి వేములవాడ పట్టణ బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలు, పిల్లలు స్థానిక భీమేశ్వర ఆలయానికి వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా తొలి ఏకాదశి రోజున వేములవాడ పట్టణ బ్రాహ్మణ మహిళలు, పిల్లలు స్థానిక భీమేశ్వరాలయంలో భక్తితో లలిత సహస్ర నామ పారాయణం, అనంతరం పిల్లలు, పెద్దలు ఆటపాటలో గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేసుకోవడం జరిగిందని బ్రాహ్మణ మహిళలకు తెలియజేశారు.

ఆషాడ మాసంలో వచ్చే ఏకాదశి తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. దీనిని శయన ఏకాదశి కూడా అంటారు. ఈరోజు నుండి శ్రీ మహావిష్ణువు క్షీరాబ్ధియందు శయనిస్తాడు. కాబట్టి దీనిని శయన ఏకాదశి అని అంటారు. నిజానికి ఒక రకంగా పరిశీలిస్తే ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు పంచభూతాలు, సూర్యచంద్రులు గ్రహాలు పరస్పర సంబంధాన్ని, వాటి గమనాన్ని బట్టి సంకేతంగా చెప్పుకోవచ్చు. అయితే మనకు ప్రత్యక్ష దైవమని సూర్యుడు దక్షిణం వైపునకు మరలినట్టు, ఈరోజు నుంచి దక్షిణాయన ప్రారంభం సూచిస్తుందని,



చతుర్మాస వ్రతం కూడా ఈ రోజు నుండి ప్రారంభమవుతుంది. ఇదే రోజునుండి గో పద్మ వ్రతమును ఆచరిస్తారని, ఈ వ్రతాన్ని ఈరోజు మొదలుకొని కార్తీక మాస శుక్లపక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ది ద్వాదశి వరకు ఆచరించవలెనని మన పురాణాలు చెబుతున్నాయని, మన పంచాంగం ప్రకారం నెలకు రెండు చొప్పున 24 ఏకా దాశులు వస్తాయి కాబట్టి చాంద్రమానం ప్రకారం మూడు సంవత్సరాలకు ఒకసారి అధికమాసం వస్తుందని అలాంటప్పుడు 26 ఏకా దాసులు వస్తాయని, అన్నింటిలోకి ముఖ్యంగా తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి ఎక్కువగా జరుపుకుంటామని, అలాగే ఈ తొలి ఏకాదశి సుదూర ప్రాంతాల్లో ఉంటున్న మహిళలు కూడా వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు భీమేశ్వర ఆలయంలో భక్తితో పాల్గొన్నారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వంద మందికి పైగా పట్టణ బ్రాహ్మణ మహిళలు, పిల్లలు వివిధ ఆటలు, పాటలలో పాల్గొన్నారు.

## గాజాలో తీవ్రమైన మానవతా సంక్షోభం

గాజాలో తీవ్రమైన మానవతా సంక్షోభంపై ఐక్యరాజ్య సమితి ( ఐరాస ) సెక్రటరీ జనరల్ అంటోనియో గుటేస్ ఆందోళన వ్యక్తం చేశారు. సాదారణ ప్రజల మరణాలను ఆయన ఖండించారు.గత కొన్ని రోజుల్లో ఇజ్రాయెల్ సైన్యం బెదిరింపులకు భయపడి దాదాపు 30 వేల మంది ప్రజలు భద్రత లేకుండా తమ గూడు వదిలి పారిపోవాల్సి వచ్చిందని, ఆశ్రయం, ఆహారం, ఔషధాలు నీరు వంటి ప్రాథమిక అవసరాల్లేవని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రయం, ఆహారం కోసం వచ్చిన వారిపై జరిగిన దాడుల్లో వేలమంది పాలస్తీనియన్లు మరణించారు, అనేక మంది గాయపడ్డారు. గత కొన్ని రోజుల నుండి గాజాకు ఇంధన సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ఇంక్యుబేటర్లు మూతపడ్డాయి, గాయపడిన వారిని, రోగులను తరలించేందుకు అంబులెన్స్‌లు అందుబాటులో లేని పరిస్థితి, నీటిని శుద్ధి చేయలేని దుస్థితి ఏర్పడింది. ఐరాస, ఇతర సహాయ సంస్థలు నిర్వహిస్తున్న స్వల్ప సహాయ కార్యక్రమాలు కూడా ఆగిపోయే ప్రమాదం ఉందని గుటేస్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మానవతా చట్టాల ప్రకారం పౌరులను గౌరవించాలి, రక్షించాలి వారి అవసరాలను తీర్చాలని గుటేస్ స్పష్టం చేశారు. ప్రజలకు సహాయం అందించేందుకు ఐరాస వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని, సురక్షితంగా పెద్ద ఎత్తున సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని , ఇజ్రాయిల్‌తో సహా అన్ని పక్షాలు అంతర్జాతీయ చట్టాలను పాటించాలని, వెంటనే శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని, బందీలుగా ఉన్నవారిని షరతులు లేకుండా విడిచిపెట్టాలని మరోసారి ఆయన కోరారు.

# మణికొండలో బాస్కెట్ బాల్ క్రీడా పోటీలు







**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 6 జూలై 2025**మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఫ్యూచర్ కిడ్స్ స్కూలు ఆద్వర్యంలో ఆంధ్ర తెలంగాణ జోన్-ఈ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడా పోటీలు అల్కాపూర్ లో గల జయశంకర్ పార్కులో శనివారం రోజున మొత్తంగా 14 బాలికల జట్టులు పోటీలలో పాల్గొనగా అండర్ 14 మరియు 16 లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారనీ, రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల సాధించగా మూడవ స్థానం సుజాత గర్ల్స్ స్కూల్ సాధించారని తదనంతరం అండర్ 17 లో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారనీ, రెండవ స్థానం నాసిర్ బాలికల పాఠశాల సాధించారని ఫ్యూచర్ కిడ్స్ స్కూలు డైరెక్టర్ శైలజా రావు, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి కోఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, కోశాధికారి హరనాథ్ రెడ్డి ఆటల పోటీలకు సంబంధించి ఇంటర్ నేషనల్ కోచ్ అరబిందో, రిఫరీ వినోద్ కుమార్, రాజి రెడ్డి, నార్మన్ లు తెలియ చేశారు. ఆదివారం రోజున బాలుల బాస్కెట్ బాల్ క్రీడా పోటీలలో మొత్తంగా 15 జట్టులు పాల్గొనగా అందుకు గాను ముఖ్య అతిథిగా మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ముఖ్య సలహా దారుడు అందె లక్ష్మణ్ రావు, చీఫ్ పాట్రన్, స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో ఫ్యూచర్ కిడ్స్ స్కూలు క్రీడాకారులతో పాటు సుజాత, నాసిర్, గీతాంజలి వేదిక, ఇంటర్ నేషనల్, కల్పా స్కూలు వారు పాల్గొన్నారు. అంతిమ ఫలితాలలో అండర్ 14, 17 మరియు 19 లలో మొదటి స్థానం ఫ్యూచర్ కిడ్స్ స్కూలు కైవసం చేసుకొన్నారనీ, రెండవ స్థానం నాసర్ పాఠశాల వారు సాదించినారని, ఈ పోటీలలో ఉత్తమముగా ఆట ఆడిన వారిని నేషనల్ లెవెల్ పోటీలకు పంపడం జరుగుతుందని నిర్వాహకులు తెలియ జేసినారు.

# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద









**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 6 :** రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి,గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని,సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు.అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని,ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు.రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. (ఎస్.సి.సి.ఎల్.) 2024- 25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు.అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసన సభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని,ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని,ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా ఎ ు ్రా రి ్త చే య ు ా ల ని తెలిపారు.మార్కెట్,బేస్మెంట్,లెంటల్,స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు,చేపడుతుందని,ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్.టి.సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట వాకర్ సభ్యులు సమావేశం





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 06 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట వాకర్ అసోసియేషన్ సభ్యులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాకర్ సభ్యులు మాట్లాడుతూ... గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా చెట్ల తీర్థాలకు వెళ్లడానికి నిర్ణయించడం జరిగింది.సభ్యులందరూ ఎక్కడ చెట్ల తీర్థాలకు వెళ్లే స్థలం గురించి తెలియచేయగలరు ఈ నెల జూలై 13 తారీకు నాడు వెళ్లడానికి నిశ్చయించినాము.మీ మీ అభిప్రాయాలు స్థల నిర్ణయం తర్వాత సభ్యులు ఎలా వెళ్లాలో నిర్ణయం జరుగుతుంది.చెట్ల తీర్థాలకు వెళ్లేవారు మూడు రోజులలో తమ అంగీకారాన్ని తెలుపగలరు.ఎంతమంది వచ్చినా వెళ్ళుట ఖాయమని ప్రకటించేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,బొప్పు సత్తిస్,రమణ,సుధాకర్,మధు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వట్టెంల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్పకు ఘనంగా బోనాలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్పకు ఘనంగా బోనాలు సమర్పించారు. ఆషాడ మాసం తొలి ఏకాదశి ఆదివారం రోజున కురుమ సంఘం సభ్యులు బోనాలు సమర్పించారు. కురుమ కులస్తులకు ఆరాధ్య, ప్రీతికరమైన దేవుడు బీరప్పకు నైవేద్యాలతో పూజలు నిర్వహించారు. ప్రజలు ఆయురారోగ్యాలు కలిగి, పాడిపంటలు బాగా పండాలని, ఆవులు, గొర్రెలు, మేకలు బాగుండాలని, అష్ట సంపదలు కలగాలని కురుమ కులస్తులు ఆ బీరప్పను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు ఎగుర్ల రాజు, చంద్రశేఖర్, అనిల్, వెంకటస్వామి, ఆంజనేయులు, శ్రీనివాస్, మేకల కొమురయ్య, కనుకయ్య, ఎగుర్ల కుమార్, కురుమ సంఘం సభ్యులు, యూత్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చతుర్వేద స్మార్త పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 157 మంది వేద పండిత విద్యార్థులకు పట్టాల పంపిణీ.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పార్వతి రాజరాజేశ్వర అఖిలభారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు.

విద్వత్ సదస్సులో భాగంగా వేద పండితులకు నిర్వహించిన చతుర్వేద స్మార్త పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన 157 మంది వేద పండిత విద్యార్థులకు పట్టాల పంపిణీ.

ముఖ్యఅతిథిగా హాజరైవేద పండిత విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

పరీక్షలు నిర్వహించిన వేద పండితులకు ఘన సన్మానం చేసి, ప్రశంస పత్రాలు అందజేసిన విప్.

తొలి ఏకాదశి సందర్భంగా రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రం వేములవాడలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

భారత దేశం సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు.

హైందవ సాంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోనే ఇతర దేశాలు ఆచరిస్తున్నాయి అన్న రు.

అనేక ఆశ్రమాలలో, దేవాలయాలలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఆలయాలను అభివృద్ధి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో పరీక్ష రాసే వేద విద్యార్థుల సంఖ్య పెరగాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేద పండితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నరు. మన పూర్వీకులు తాళపత్ర గ్రంథాల ద్వారా వేదాలను మనకు అందించారని గుర్తు చేశారు. గతంలో రాజన్న దేవస్థాన చైర్మన్ గా చేసిన సందర్భంగా ఆలయంలో అనేక అభివృద్ధి పనులు చేశానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజన్న ఆలయ విస్తరణ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నరు. నాలుగు పర్యాయాలు శృంగేరి వెళ్లి ఆలయ అభివృద్ధి విస్తరణ పై పీఠాధిపతులతో చర్చించి ముందుకు వెళ్తున్నాం అన్నారు.

47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు, 35 కోట్ల రూపాయలతో అన్నదాన సత్రం నిర్మాణం చేస్తున్నామన్న రు.

150 కోట్ల రూపాయలతో రాజన్న ఆలయ అభివృద్ధికి కేటాయించడం జరిగింది అన్న రు. వేలాదిగా వచ్చే రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం ముందుకు పోతున్నామన్నారు.

76 కోట్ల రూపాయలతో ఆలయ విస్తరణ పనులకు టెండర్లు పిలుస్తున్నామన్నారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నరు. రాజన్న ఆలయ విస్తరణ ఏ ఒక్కరి సొంత ఎజెండా కాదని, ఇది రాజన్న భక్తుల ఏజెండా అన్నారు. ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు తీసుకొని ముందుకు వెళ్తామన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణకు అందరూ కలిసి రావాలని ఆయన వేములవాడ పట్టణ ప్రజలను, భక్తులను కోరారు. రోడ్డు వెడల్పు లో భూ నిర్వాసితుల త్యాగం మరువలేనిది అన్నారు. వారికి ప్రభుత్వం తరఫున ప్రత్యేక ఆలోచన చేస్తున్నామన్నారు.

పట్టాలు పొందుతున్న వేద పండిత విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈవో రాధ బాయి, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, వివిధ రాష్ట్రాల నుండి వేద పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు కుటుంబానికి మాయని మచ్చ రమేష్ బాబు.

**అధికార బలంతో నాపై అక్రమ కేసులు పెట్టాడు, మా పాపం తగిలి పౌరసత్వం కోల్పోయాడు.**

**దొరనే దొంగ అన్న చందంగా ఆయన వ్యవహారం.**

**భారతదేశ అత్యున్నత చట్టాలను మోసగించిన చరిత్ర రమేష్ బాబుది.**

**15 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉన్న, ఒక్క కార్యకర్తను సంపాదించుకోలేకపోయాడు.**

**ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు పొందిన ప్రజాధనం వెంటనే రికవరీ చేయాలి.**


**వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ ఫైర్.**



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరుడు కాదంటూ ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేసిన న్యాయపోరాటం గత కొద్ది రోజుల క్రితం ఫలించింది. అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రెవెన్యూ అధికారులు రమేష్ బాబు ఓటు హక్కును తొలగిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేయడాన్ని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం గౌడ్ స్వాగతించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక గొప్ప భారత స్వాతంత్ర సమరయోధుడి కుటుంబంలో జన్మించిన చెన్నమనేని రమేష్ బాబు వారి కుటుంబానికి ఒక మాయని మచ్చగా చరిత్రలో నిలిచిపోతారని విమర్శించారు. గతంలో తాను ప్రజల పక్షాన పోరాడితే అధికార బలంతో తప్పుడు రిజర్వేషన్ ఎస్సీ తీసుకువస్తే హైకోర్టు ద్వారా జనరల్ రిజర్వేషన్ తీసుకువచ్చి వట్టెంల ఎంపీటీసీగా పోటీ చేసి గెలిచానని, తనకున్న అధికార బలంతో ప్రజల పక్షాన పోరాడితే అక్రమ కేసు పెట్టి 41 రోజులు జైల్లో వేశాడని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి తనను అనేక ఇబ్బందులకు గురి చేశారని అయినా కూడా ప్రజల పక్షాన పోరాడమని, తన పాపమే పౌరసత్వ రూపంలో ఆయనను వెంటాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పౌరసత్వం నుండి భారత దేశ అత్యున్నతమైనటువంటి చట్టాలను మోసం చేసిన ప్రొఫెసర్ గా ఆయన చరిత్ర ఎప్పుడు మర్చిపోదని వ్యాఖ్యానించారు. నీతి నిజాయితీకి మారుపేరు అని చెప్పుకునే వ్యక్తికి ఓటు హక్కు తొలగిస్తే కనీసం ఒక్క కార్యకర్త అయిన ఆయన గురించి మాట్లాడకపోవడం విడ్డూరమని, 15 సంవత్సరాలు వేములవాడ ఎమ్మెల్యేగా ఉండి కేవలం ఒక్కరంటే ఒక్క కార్యకర్త కూడా తన వెంట సంపాదించుకోలేకపోయారని అన్నారు. దొరనే దొంగ అన్న చందంగా రమేష్ బాబు వ్యవహారం ఉంది అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా పదవిలో ఉన్నప్పుడు పొందిన ప్రజాధనం వెంటనే రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయస్థానాల ద్వారా రమేష్ బాబు పై మా పోరాటం కొనసాగుతూనే ఉంటుందని రంగు వెంకటేశం గౌడ్ హెచ్చరించారు.

## వేములవాడలో యువకుడి ఆత్మహత్య.

## జీవించడం కష్టం, చనిపోవడం అంతకన్నా కష్టం, యువకుడు సూసైడ్ నోట్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని మటన్ మార్కెట్ ఏరియాకు చెందిన దీటి వేణుగోపాల్ – రాణి దంపతుల మొదటి కుమారుడు రోహిత్ (24) శనివారం అర్ధరాత్రి వేళ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. రోహిత్ ప్రస్తుతం బిటెక్ చదువుతున్నట్లు తెలిసింది. స్థానికుల సమాచారం మేరకు రోహిత్ గత కొంతకాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉండగా రోహిత్ ఆత్మహత్యకు ముందు రాసిన సూసైడ్ నోట్ తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ లేఖ అతని మానసిక పరిస్థితిని తెలియజేస్తుంది. లోకమాత పాలక జగన్మాత, అన్నపూర్ణాదేవి, కాపాడు, కరుణించు, క్షమించు, నడిపించు, దయ చూపు తల్లి జై భవాని, మతి, తెలివి ఉండే నా తలరాత ఇలా రాశావా? అదే నీ కొడుక్కి అలా రాయలేదే, మేము కొడుకులం కాదా, అని మొదలుపెట్టి నేను భగవంతుని దయవల్ల మంచిగా బ్రతకాలి అనుకున్నా, అందమైన కలల జీవితాన్ని అనుభవించాలనుకున్న కానీ నా ఆశలన్నీ ఆవిరి అయ్యాయి. జీవితంలో ఏదైనా సాధించాలి లేదా చనిపోవాలని తెలుసు కానీ నేను చనిపోవాలని నిర్ణయించుకున్నాను. దీనికి కారణం ఏమిటంటే జీవించడం అనేది ఎంతటి కష్టమో, చావడం అనేది అంతకంటే కష్టం అందుకే నేను చనిపోవాలని చాలాసార్లు ప్రయత్నం చేశాను. కానీ ఇప్పటికీ ఈరోజుతో నా తలరాత మోసిపోతుంది. నా ఈ పూర్తి జీవితాన్ని మాతకు అంకితం చేస్తున్నాను. నాకు మరో జన్మ అవసరం లేదు ఏది ఏమైనా నేను దయగల నిజాయితీ కలిగిన వ్యక్తిగా ఎలాంటి స్వార్థం లేకుండా బ్రతికాను, ఎవరైనా తన మీద ఆరోపణలు చేస్తే అది వారి మనస్సాక్షికే వదిలేస్తున్నాను. చివరగా నా దేహాన్ని కాశీలో ఖననం చేసి నా శరీరం మొత్తాన్ని విశ్వంతో కలిపేయాలని కోరుకుంటున్నట్లు డా. డి. ఆర్. పేరుతో లేఖ రాశాడు.

## అఖండ భజన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



ఈ కార్యక్రమంలో చందుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** ఆదివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో మహాలక్ష్మి ఆలయంలో సాదు సజ్జన భజన మండలి వారి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పర్వదినాన నిర్వహించే అఖండ భజన కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా అఖండ భజన నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో తాను కూడా నిర్విరామంగా 21 సంవత్సరాలుగా చందుర్తి మండల కేంద్రంలోని అమ్మవారిని దర్శించుకుని అఖండ భజనలో పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ.

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్ట్ సభ్యుడు లాల. లింగమూర్తి, అడ్వకేట్ పెళ్లిరోజు సందర్భంగా.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు లాల. లింగమూర్తి, అడ్వకేట్ పెళ్లిరోజు సందర్భంగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 80 మంది రోగులకు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని, ఎవరి పుట్టినరోజు అయిన, పెళ్లిరోజు అయినా దాతల కోరిక మేరకు ముందుగా వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రోగులు వెళ్లారు అంటే దాదాపు వారిలో చాలామంది పేదవారే ఉంటారని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వోడ్యాల వేణు, పాత సంతోష్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, తాళ్లపల్లి ప్రశాంత్, దాత లాల లింగమూర్తి పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ రిటర్నింగ్ అధికారిగా భోగ జగదీష్ నేత



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** అఖిల భారత యువజన కాంగ్రెస్ ఎన్నికల కమిటీ.. భోగ జగదీష్ నేత ను మధ్యప్రదేశ్ రిటర్నింగ్ అధికారిగా నియమించింది.

మధ్యప్రదేశ్ లో ప్రస్తుతం జరుగుతున్న యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ ఎన్నికకు ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన యూత్ కాంగ్రెస్ జాతీయ ఎన్నికల కమిటీ.

మధ్యప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు.. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల నియమనిబంధనలు అమలు చేస్తూ.. సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు వివిధ రాష్ట్రాల నుంచి ఆరుగురు రిటర్నింగ్ అధికారులను నియమించింది.

అందులో తెలంగాణ కాంగ్రెస్ నుంచి భోగ జగదీష్ సేవలను గుర్తించి.. మధ్యప్రదేశ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా అవకాశం కల్పించింది.

మధ్యప్రదేశ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమిస్తూ.. IYC ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు.

### టీపీసీసీ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం

సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు.

తెలంగాణ ప్రజా సమస్యల పై కేసీఆర్ కి చిత్తశుద్ధి ఉంటే.. అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడాలి కదా.

రోడ్ల పైన చర్చ పెట్టడానికి..కేటీఆర్ ఎమ్మెల్యే నా.. సర్పంచ్ హా..

కేసీఆర్ కి మొదటి గురువు ఎన్టీఆర్. రెండవ గురువు చంద్రబాబు.

తెలంగాణను కేసీఆర్ ఒక్కడే తేలేదు.. మేము ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించాం.

అమరుల త్యాగాలతో తెలంగాణ సాకారం అయ్యింది.

రేవంత్ రెడ్డి స్వయం కృషితో సీఎం అయ్యారు.

కేటీఆర్ నీ సవాల్ ను స్వీకరిస్తున్నాం.

మీ స్థాయికి మా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వస్తారు..

మీరు చర్చ వస్తారా.. మేమే ఏర్పాట్లు చేస్తాం. రండి. దేని పైన అయిన చర్చ సిద్ధం.

# మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ లో మమతా సంతోష్ గుప్తా అతిథిగా హాజరయ్యారు




**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** భద్రివిశాల్ పన్నాలాల్ పిట్టి ట్రస్ట్, అగర్వాల్ సేవాదళ్ మరియు తెలంగాణ చాంబర్ ఆఫ్ డ్రగ్స్, హైదరాబాద్ వారు ఎల్.సి.హెచ్ సాధూరాం ఐ హస్పిటల్ దోమల్ గూడ రెయిన్‌బో చిల్డ్రన్స్ హార్ట్ ఇన్సిట్యూట్ బంజారా హిల్స్ కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ బేగంపేట్ శ్రీ భగవాన్ మహావీర్ వికలాంగ్ సహాయత సమితి హైదరాబాద్ సహకారంతో గన్‌ఫౌండ్రీలోని కెమిస్ట్ భవన్‌లో నిర్వహించిన మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ లో మమతా సంతోష్ గుప్తా అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ అగర్వాల్ ,సుధీర్‌గుప్తా , సురేందర్ గోయల్ ,బజరంగ్ కూమార్ బంగాడియా ,ఎం.సత్యనారాయణ,సంబయ్‌కూమార్ జైన్,తదితరులు పాల్గోన్నారు.

# కేటీఆర్ తో నారా లోకేష్ మంతనాలు ఎవరికి లబ్ది చేయడానికో

## టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ కి కేటీఆర్ ప్రతిసవాళ్లు విసురుతున్నారు..

అన్ని అంశాల పై రేపు అమరవీరుల స్థూపం వద్దకు రా చర్చ చేద్దాం.

మీ హయంలో రేవంత్ రెడ్డి అంటే ఆయన ఎవరు అన్నావు..

ఇప్పుడు ఆయన పేరు పక్కన నీ పేరు వస్తె చాలు అని తహతహలాడుతున్నావ్.

రైతుల సంక్షేమం మీద మాట్లాడేందుకు మీకు సిగ్గు ఉండాలి.

పదేళ్లలో రైతులు చనిపోతే కనీసం పట్టించుకోలేదు.

నీ సవాళ్లకు సామ రామ్మోహన్ రెడ్డి సరిపోతారు..

సీఎం తో పోల్చుకోకు కేటీఆర్.

గోదావరి,కృష్ణ లో తెలంగాణ వాటా కోసం ప్రభుత్వం పోరాటం చేస్తుంటే.. బనకచర్ల ఆపేందుకు ప్రయత్నాలు చేస్తుంటే..

కేటీఆర్ ఏపీ మంత్రి నారా లోకేష్ తో రహస్య మంతనాలు జరుపుతున్నాడు..

కేటీఆర్ తో నారా లోకేష్ మంతనాలు ఒక్కసారి కాదు.. పలు మార్లు కలిశారు..

ఆ రహస్య మంతనాలు ఎవరికి లబ్ది చేయడానికో కేటీఆర్ చెప్పాలి

## నీటి సంపులో పడి చిన్నారి బాబు మృతి.

### వేములవాడ అర్బన్ మండలం చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీలో విషాదం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ అర్బన్ మండలంలోని చింతల్ టానా ఆర్ అండ్ ఆర్ కాలనీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఇంటి ముందు ఆడుకుంటున్నా రిషి (4) అనే చిన్నారి బాబు ఆకస్మాత్తుగా ఇంటి సమీపంలోని సంపులో పడిపోవడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

బాబు అరుపులు ఎవరికి వినిపించకపోవడంతో, కొన్ని క్షణాల తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు బాబుని బయటకి తీశారు. అయితే అప్పటికే బాబు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

బాబు మరణ వార్తతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో రిషి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సంఘటనపై వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జులై 06 :** ప్రభుత్వ శాఖల అధికారులు ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా కార్యాలయాల రిజిస్టర్లు,రికార్డులు, అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పనిచేస్తాయని,ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అధికారులు,ఉద్యోగులు, ఇబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని,వివిధ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు జవాబుదారీగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# సీఐటీయూ అధ్వర్యంలో కార్మికుల బైక్ ర్యాలీ

## -జెండా ఊపి ప్రారంభించిన సీపీఎం జిల్లా కార్యదర్శి సంకే రవి





**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూలై 6 :** కేంద్రంలోని బిజెపి,మోడీ రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పార్టీలు, కండువాలు మాత్రమే వేరు పరిపాలన విధానం బడా పెట్టుబడుదారులు కార్పొరేట్ లా ఖజానా నింపడానికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేయడమే వారి లక్ష్యం ఈ నిరంకుషత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కు నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నీ సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి ప్రారంభించారు. మార్కెట్ నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ ప్రదర్శనగా సాగింది. ఈ సందర్భంగా నాయకులు దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్ లు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం మొదటి నుండే రైతు, కార్మిక, వివిధ తరగతుల ప్రజలపై ఏదో ఒక రూపంలో దాడి చేస్తూనే ఉందన్నారు. గతంలో రైతులపై మూడు నల్ల చట్టాలతో దాడి చేస్తే, వాటిని తిప్పి కొట్టడానికి రైతాంగమంతా పెద్ద ఎత్తున పోరాటాని నడిపించి మూడు చట్టాలను తిప్పికొట్టారన్నారు. కార్మిక వర్గంపై కూడా లేబర్ కోడ్ ల పేరుతో కార్మికులకు ఉన్న 49 చట్టాల నుంచి 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి ఖజానా నింపుకోవడానికి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా బలి చేస్తున్నారన్నారు. ఈ లేబర్ కోడ్ లను తిప్పి కొట్టడానికి కార్మిక వర్గానికి అండగా దేశవ్యాప్తంగా ఉన్న స్వతంత్ర ఫెడరేషన్లు, రైతు సంఘాలు,రైతు కూలీల సంఘాలు, అసోసియేషన్లు, విద్యార్థి సంఘాలు, విద్యుత్తు రంగ కార్మికులు ఇలా అన్ని రంగాల ప్రజలు ఈ పోరాటానికి మద్దతుగా నిలబడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బిజెపి మోడీ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ జీవో నెంబర్ 282 పేరుతో 12 గంటల విధానాన్ని అమలు చేయమని సర్క్యులేరు జారీ చేయడం కార్మిక వర్గాన్నే కాక నమ్మి ఓటేసిన తెలంగాణ రాష్ట్ర ప్రజల యొక్క నమ్మకాన్ని వమ్ము చేయడమే అవుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మెలకు కూడా రైతంగ పోరాట స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కేస్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గందం రవి, రమేష్ నాయకులు తిరుపతి, సంగి పోషం, వి. నిర్మల, రాజేంద్ర ప్రసాద్, రవీందర్, శ్రీధర్, రాయమల్లు, కొమ్మురయ్య,

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com